కుక్కల దాడిలో 45 మేకపిల్లలు మృతి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన కాట్రేవుల మల్లయ్యకు చెందిన 45 మేకపిల్లలు కుక్కల దాడిలో చనిపోయినట్టు బాధితుడు మల్లయ్య మంగళవారం తెలిపారు. మేత కోసం పంకెన గ్రామానికి వెళ్లగా అక్కడ మేక పిల్లలపై కుక్కలు దాడి చేసి చంపినట్టు తెలిపారు. సుమారు రూ.లక్ష నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 08 ఫిబ్రవరి 2023

నేడు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో నేడు విద్యుత్ వినియోగదారుల అవగాహన సమావేశం జరుగుతుందని కాటారం డీఈ నాగరాజు మహదేవపూర్ ఏఈ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు వినియోగదారులకు విద్యుత్తు అవసరాలు, మీటర్లు, వోల్టేజీ ట్రాన్స్‌ఫార్మర్లు మారడం తదితర సమస్యలపై ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు



వరంగల్‌లో త్వరలో ఎల్‌టిఐ మైండ్ ట్రీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో వరంగల్‌లో త్వరలో ఎల్‌టిఐ మైండ్ ట్రీ కార్యాలయం ప్రారంభం కానుందని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. తమ కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభించాల్సిందిగా మంగళవారం హైద్రాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను ఎల్‌టిఐ మైండ్ ట్రీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గొల్లపూడి కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేష్ రంజన్ పాల్గొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్ తరువాత ఓరుగల్లు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో ఐటి పరిశ్రమ విస్తరణకు విశేష కృషి చేస్తున్నదని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఇప్పటికే ఓరుగల్లు నగరంలో ప్రముఖ ఐటి సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయని ఇప్పుడు ఎల్‌టిఐ మైండ్ ట్రీ కంపెనీ రాకతో ఓరుగల్లు నగరం ఐటి రంగంలో మరింత పురాగమాభివృద్ధిని సాధిస్తుందని అందుకు విశేషమైన కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు వినయ్‌భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి ఎర్రబెల్లిని కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిక్తా పట్నాయక్ మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు, కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ జిల్లా సమస్యలు, పరిష్కారాలను మంత్రి, కలెక్టర్‌కు వివరించారు. జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్‌గా, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో హన్మకొండ జిల్లాలో మరింత సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని, నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కలెక్టర్‌ను కలిసిన 'మర్రి'

హన్మకొండ జిల్లా కలెక్టర్గఆ బాధ్యతలు స్వీకరించిన సిక్తా పట్నాయక్‌ను కుడా మాజీ ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంచి పేరు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

వరంగల్ పిటిసి ప్రిన్సిపాల్‌గా పూజ

సిసిఎస్ డిసిపిగా మురళీధర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఐ. పూజ బదిలీపై వచ్చారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 7గురు నాన్ కేడర్ ఐపిఎస్ అధికారుల బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత క్రితం పూజ మామునూరు 4వ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేశారు. వరంగల్ క్రైమ్ డిసిపిగా డి. మురళీధర్ బదిలీపై వచ్చారు. మురళీధర్ గతంలో నర్సంపేట డిఎస్పీగా పనిచేశారు.



జేఈఈ ఫలితాలలో ఎస్ఆర్ ప్రభంజనం

నవతెలంగాణ-హనంకొండ చౌరస్తా

దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జే ఈ మెయిన్-2023 సెషన్ వన్ మంగళవారం వెలువడిన ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయస్థాయిలో ఎస్ఆర్ విజయ పతాకాన్ని మరోసారి ఎగురవేశారు. కళాశాల యాజమాన్యం ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి ,సంతోష్ రెడ్డి భవిష్యత్తులో మరింత అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర జాతీయ-2023 సెషన్ వన్ ప్రవేశ పరీక్షలలో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన పి నర్మదా 99.96 శాతం, మణిదీప్ రెడ్డి 99. 96 శాతం, జి సాత్విక్ 99.95శాతం సాధించి ఎస్సార్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. జాతీయ స్థాయిలో వరుసగా 99 87 శాతం, 99.87 శాతం,99. 84 శాతం, 99.79 శాతం ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన 26 విద్యార్థులు పైగా 99 శాతం లైన్‌ను సాధించారు. వారిలో దీక్షిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, సోనిక ,సహర్స్, కృష్ణ ,షేక్ అబ్దుల్ సమీర్, శివరాజ మల్లిక్, రంజిత్ రెడ్డి, రాజేశ్వరి, శ్రావణ్‌కుమార్ విద్యార్థులు సాధించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారన్నారు.

యువత ఉద్యమించాలి : డీవైఎఫ్ఐ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

నేటి యువత నిరుద్యోగ హక్కుల కొరకు ఉద్యమించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన గుడిసేవాసులను సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో డీవైఎఫ్ఐ మండల విస్తృతస్థాయి సమావేశం బి సంజీవ అధ్యక్షతన జరిగింది. ఐ వెంకటేష్ హాజరై మాట్లాడారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండానే ఉన్న ఐటీ రంగంలో ఉద్యోగాలను ఊడదీస్తు నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. మతం, కులం పేరుతో యువతను చెడు మార్గం పట్టిస్తుందని విమర్శించారు. దేశంలో యువత హక్కులను సాధించడానికి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిట్టబోయిన రమేష్, పల్లపు రాజు, జక్కువేను, సాదు శీను, ఉదయ్, జ్యోతి, కారం రజిత, రేణుక, కందుల శ్రావణ్, పి అరుణ్, బత్తుల సాయికుమార్, సాంబ, మణికంఠ, రాజేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు,

పురాతన కట్టడాలు, వారసత్వ సంపదను కూలగొట్టి

తన వాస్తును ప్రదర్శిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ - ములుగు

పురాతన కట్టడాలు, వారసత్వ సంపదను ముఖ్యమంత్రి కేసీఆర్ కులగొట్టి తన వాస్తు ప్రదర్శిస్తున్నాడని టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ముందుగా రామప్పలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, గైడ్‌ల ద్వారా ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత అడిగి తెలుసుకున్నారు. రామప్ప నుండి హత్ సే హత్ పాదయాత్ర కొనసాగించారు. ఎంపీ రేవంత్‌రెడ్డి తలపెట్టిన హత్ సే హత్ పాదయాత్ర మంగళవారం ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క నేతత్వంలో రామప్ప నుండి మొదలైయింది. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... కాకతీయుల కాలం నాడు రేచర్ల వారు నిర్మించిన రామప్ప ఆలయం నేటికి 800 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. అద్భుతమైన కళాఖండాలు, ప్రపంచానికి సంబంధించిన బిన్న సంస్కంతులను ఇక్కడ కళాఖండాలు ఉంచిన కాకతీయుల వైభోగాన్ని కోనియాడారు. ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నమాని చేపుతున్నారని, కానీ, యునోస్కో గుర్తింపు పొందిన రామప్ప అలయంలో పరిస్థితి ఇందకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఆర్కియాలజి డిపార్ట్‌మెంట్ నామా మాత్రంగా ఉందన్నారు. సెక్రటేరియట్ దగ్గర పురాతన కట్టాడాలు, వారసత్వపు సంపదను ముఖ్యమంత్రి కేసీఆర్ కూలగొట్టి తన వాస్తు ప్రదర్శించాడని ఏద్దేవా చేశారు. తక్షణమే అవసరమైన మేరకు నిధులు కేటాయించి కళా సంపదను కాపాడాలని, ప్రత్యేక పర్యవేక్షణ చూపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రామప్ప నుండి మొదలైయిన పాదయాత్ర సాయంత్రం వరకు ములుగు చేరుకుని కార్నర్ మీటింగ్ నిర్వహించారు. నేటి నుండి మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. హత్ సే హత్ పాదయాత్రలో పూర్తి స్థాయిలో ప్రాంత ప్రజలు, లంబాడిలు, ఆదివాసిలు, గిరిజనేతరులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రాంత అభివృద్ధి దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ ప్రాంత అభివృద్ధి దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు మంగళ వారం మండలంలోని గోపాలపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మండలంలోని నవాబుపేట గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ దళిత కాలనీలో 10 లక్షలతో సిసి రోడ్డు, పాఠశాల ప్రహరీ పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డిని అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తూ గ్రామాల అభివద్ధికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారన్నారు. నవపేట గ్రామంలో రూ.35 లక్షలతో పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రూ.10 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముదిరాజుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముదిరాజుల కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు ద్వారా అంధత్వ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయడం కోసమే బీఆర్ఎస్ స్థాపించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిని ముదిరాజ్ కమ్యూనిటీ నాయకులు సన్మానించారు. అనంతరం నవ పేట గ్రామ దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు గ్రామంలో దళితవాడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో కమ్యూనిటీ హాల్ కోసం పది లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్, ఎంపీడీవో రామయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య ప్రధాన కార్యదర్శి మడికొండ రవీంద్రరావు, ఏరుకొండ రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ట సురేష్, నవాబుపేట ముదిరాజ్ సంఘం నాయకులు, చిట్యాల ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ ఉపసర్పంచ్ చాడ ఆనంద్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

- ఐటీడీఏ పీవో అంకిత్



నవతెలంగాణ- ములుగు

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన విద్య పుష్టికరమైన భోజనం అందించాలని ఎటు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆశ్రమ పాఠశాలల, జూనియర్ కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. జిల్లా ములుగు మండలంలోని జగ్గన్న పెట్, రాయినిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలు,జగ్గన్న పెట్ ఆశ్రమ జూనియర్ కళాశాల,ములుగు వికాసం పాఠశాల నిర్మాణ పనులను మంగళవారం ఆయన సందర్శించారు. జగ్గన్నపేట్ ఆశ్రమ ఉన్నత పాఠశాలను(బాలికలు) తనిఖీ చేశారు. జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల పాఠశాలలో మొత్తం విద్యార్థులు, ఎస్ఎస్సి విద్యార్థుల వివరాలు, హాజరైన ఉపాధ్యాయులపై ఆరా తీశారు. ఎస్ఎస్సి విద్యార్థులతో సంభాషించారు. సిలబస్ పూర్తి చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, స్టడీ అవర్స్, హాజరయ్యే స్లిప్ టెస్టులు, ప్రత్యేక మెనూ అందించడం, స్కూల్ బ్యాగ్‌ల రసీదులు, స్టడీ మెటీరియల్, ఆహారం, అధ్యయనానికి సంబంధించిన ఏవైనా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, మిషన్ భగీరథ నీటి వినియోగం, మార్గదర్శకాల ప్రకారం మెనూ అమలుపై హెడ్ మాస్టర్ కమ్ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ని తనిఖీ చేసి, జిసిసి సరఫరాలు, బియ్యం నాణ్యత, కూరగాయలు ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారనీ, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ మొదలైన వాటిపై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, మార్గదర్శకాల ప్రకారం మెనూను అమలు చేయాలని ఆదేశించారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ఇతర తరగతి విద్యార్థులకు సాధారణ తరగతులు నిర్వహించాలన్నారు. ఖాళీగా ఉన్న కాలంలో ఆటలు నిర్వహించడం, కనీసం 5 మంది విద్యార్థులు 10 జిపిఏ గ్రేడ్‌లు పొందేలా దృష్టి పెట్టడం, ఇతర విద్యార్థులు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో 9 పైన జిపిఏ పాయింట్లను పొందే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. కళాశాలలో తాగునీటి సమస్య ఉందని, మరో బోరుబావి ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ కోరగా నీటి సమస్యను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశించారు. ములుగు పట్టణంలో రూ.150 లక్షల అంచనాతో ప్రత్యేకంగా వికలాంగ పిల్లల పాఠశాల భవనాన్ని, రూ.25 లక్షల అంచనాతో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించారు. అగ్రిమెంట్ వ్యవధి ప్రకారం పని నాణ్యతతో నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. పని ప్రారంభించిన సంవత్సరంలో పూర్తి చేయాలన్నారు. రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలోఐటీడీ ఈఈ ఎ హేమలత, డీఇ సంపత్, ఏఈఈ ప్రణీత, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పోడు రగడ

- ఏఈఓల పనితీరుపై ప్రజాప్రతి నిధుల ఆగ్రహం



నవతెలంగాణ -వెంకటాపురం

తెలంగాణ ప్రభుత్వం ఏజన్సీలో తలపెట్టిన పోడుభూముల సర్వే ఆదివాసీలకు పట్టాలు ఇచ్చేందుకా లేక భూముల నుంచి వెళ్లగొట్టేందుకా అని మంగళవారం ఎంపీపీ చెరుకూరి సతీష్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను బర్లగుడెం సర్పంచ్ కొర్సా నర్సింహమూర్తి నిలదీశారు. మండలంలోని 16 పంచాయితీల్లో 1,758 మంది దరఖాస్తులు వస్తే 81 దరఖాస్తులనే పరిగణలోకి తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పోడు దారులకు పట్టాలు ఇచ్చేందుకా గ్రామ సభలు పోడు నుంచి ఆదివాసీలను వేళ్లగొట్టేందుకా అని నిలదీశారు. పంచాయితీల్లో రైతు వేదిక కేంద్రాలు ఎందుకు ఉన్నట్లు అని వ్యవసాయ శాఖ అధికారి నర్సింహరావును ప్రజాప్రతి నిధులు నిలదీశారు. ఏఈఓలు వ్యవసాయం పై అవగాహన కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారన్నారు. ప్రభుత్వ రాయితీలు, బీమా వంటి పథకాలకు ధరఖాస్తు చేసుకోవాల్సిన సమయాల్లో ప్రజాప్రతి నిధులకు ఫోన్‌లో మెసేజ్ పెట్టి రైతులకు తెలపండి అంటూ ప్రజాప్రతి నిధులకు హుకూం జారీ చేస్తున్నారని రామచంద్రాపురం సర్పంచ్ అట్టం సత్యనారాయణ వ్యవసాయ ఖాఖ అధికారిని నిలదీశారు. రైతులకు ప్రజాప్రతి నిధులు అవగాహన కల్పించి పనులు చేస్తే ఏఈఓలు మాత్రం జీతం తీసుకుటారా అని వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు అద్దే భవనాల్లో ఏర్పాటు చేస్తే పిల్లలు ఇబ్బందులు ఏదుర్కోంటున్నారని పక్కా భవనాల నిర్మాణాలకు అధికారులకు ప్రతి పాధనలు పంపాలని వైస్ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ ఐసీడీఎస్ సీడీపీఏకు తెలిపారు. పాత్రాపురం, టేకులబోరు గ్రామాల్లో అంగన్‌వాడీ భవననిర్మాణాల కోసం కలెక్టర్ రూ.5 లక్షలు ప్రత్యేక నిధులు కేటాయించారని ఆ నిర్మాణాలకోరుకు స్తలం కేటాయించాలని కోరారు. ఈ సమావేవంలో పలు శాఖల పనితిరు పై అధికారులతో ప్రజాప్రతి నిధులు సమీక్షించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పాయం రమణ, తహసీలార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి

అధికారులు చేపట్టిన పోడు సర్వే సక్రమంగా లేదని తిరిగి సర్వే నిర్వహించడంతో పాటు ధరఖాస్తు దారులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండలంలో బారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరం ఎదుట బైటాయించారు. మండల పరిషత్ సమావేశంలో పోడు భూముల పై తీర్మానం చేయాలంటూ నినాదాలు చేశారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, ఎంపీపీ చెరుకూరి సతీష్, జడ్పీటీసీ పాయం రమణలకు ఆదివాసీలు విడివిడిగా వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్బంగా ఆదివాసీ నవనిర్మాణ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మాట్లాడుతూ.. మండలంలో పోడు రైతులు 1,758మంది ధరఖాస్తులు చేసుకుంటే 70 మంది కి మాత్రమే హక్కు పత్రాలు ఇవ్వడానికి అనుమతులు వచ్చాయన్నారు.తిరస్కరణకు గురేన ధరఖాస్తులు ఎందుకు తిరిగి పరిశీలించబ్డేదనా ఎద్దేవా చేశారు. బర్లగుడెం, రాచపల్లి, ఎదిర పంచాయితీల్లో గ్రామసభలే జరగ లేదన్నారు. ప్రజలు అటవీ గ్రామసభలు తిరస్కరించారన్నారు. అధికారులు మాత్రం ఆ పంచాయితీల్లో గ్రామసభలు జరిగినట్లు తప్పుడు నివేధికలు ఉన్నతాదికారులకు ఎందుకు పంపారన్నారు. పోడు ధరఖాస్తు చేసుకున్న రైతులందరికి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో న్యాయ స్దానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. రామచంద్రాపురం, సూరవీడు, తిప్పాపురం ,రాచపల్లి, బర్లగుడెం రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-మంగపేట

మండలం లోని రాజుపేట జడ్పీహెచ్ఎస్, రమణక్కపేట యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న సిలబస్ పూర్తి కాలేదని వచ్చే వార్షిక పరీక్షల్లో ఏమిరాయాలో తెలియక సతమతమవుతున్నామంటూ ఆయా పాఠశాలల విద్యార్థులు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగపేట-భూర్గంపాడు ప్రధాన రహదారిని దిగ్బంధించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో ఇప్పటి వరకు 50 శాతం సిలబస్ పైర్తికాలేదని వాపోయారు. వచ్చే వార్షిక పరీక్షలో ఏం రాయాలో తెలియక విద్యార్థులు తలలుపట్టుకుంటున్నారని అన్నారు. పాఠశాలల ప్రారంభం నుండి ఉపాధ్యాయుల నియామకం చేయాలంటూ మండల, జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నా నేటికీ ఫలితం లేకపోవడంతో రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిఈఓ, ఎంఈఓలు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



రూ.100 కోట్లు కేటాయించాలి

- ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఫిజియో థెరపి వైద్యానికి రూ.100 కోట్లు కేటాయించాలని ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ కోరారు. మంగళవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో కలిసి వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రతి పీహెచ్సీలో నాలుగున్నర సంవత్సరాల కోర్సు చదివిన ఫిజియోథెరపిస్టులను, ఆర్తో, న్యూరో, కార్డియోతోరాసిక్ ,స్పోర్ట్స్ లలో స్పెషాలిటీ కోర్సులు చదివిన ఫిజియోథెరపిస్టు వైద్యులను నియమించాలన్నారు. అంగవైకల్యం లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలన్నారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో ఇద్దరు చొప్పున మాత్రమే పని చేస్తున్నారని, ప్రైవేటు హాస్పిటల్స్ అపోలో కేర్ సన్ షైన్ లాంటి ఆసుపత్రులలో 60మంది ఫిజియోథెరపిస్టులు ఒక్క దావఖానలోనే పనిచేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలకి ఫిజియోథెరపీని విస్తరించాలంటే బడ్జెట్లో రూ.100 కోట్లు కేటాయించాలన్నారు. ఎంజీఎంలో 15 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పది ఫిజియోథెరపిస్టు పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విడుదల రాము, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాష్, కోశాధికారి డాక్టర్ తిరుగుడు శివరామకృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు.



బాలల సంరక్షణ అందరి బాధ్యత

- మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ వార్డుల బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి వార్డులోని బాలల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన బాలలు, బాలలపై వేదింపులు, మత్తు పదార్థాలకు బానిసయ్యే బాలలు, పౌష్టికాహార లోపంతో బాధ పడే బాలలు లేని వార్డులుగా ప్రతి వార్డును తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను మండల, జిల్లా కమిటీల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం 1 వ, 2 వ, 11వ, 14 వ వార్డుల కమిటీ లను ఏర్పాటు చేసి వాటి పని తీరును బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ధార పూలమ్మ, బానోతు రజిత, ఐసీడీఎస్ సూపర్వైజర్ సీత, డీసీపీయూ లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ మొహినొద్దీన్, సోషల్ వర్కర్ లింగారావు, ఇతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కంటి వెలుగు కార్యక్రమాన్ని భూపాలపల్లి పట్టణ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి ఒకటవ వార్డు లోని సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి, లోని హెల్త్ సబ్ సెంటర్లలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ 18 సం రాలు దాటిన ప్రజలు ఆధార్ కార్డుతో వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు గోనె రవీందర్, ప్రధాన కార్యదర్శి సెగ్గం రామయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ బెంబడి కోటి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జాడి కుమార్, దుర్గం రాజేష్, గ జాడి అశోక్, జిమ్ముడ కత్తెర శాల, సోదరి బాలాజీ , కోఆర్డినేటర్ రాజయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఇనుగాల ట్రస్ట్ ఆర్థికసాయం

నవతెలంగాణ - నడికూడ

నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఉగ్గి రాజమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం పరామర్శించి ఇనగాల చారిట్రాబుల్ ట్రస్ట్ చెక్ అందజేశారు. మండలబ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, నడికూడ మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల-వెంకటనర్సు, రాయపర్తి ఎంపీటీసీ పర్నేం శ్రీలత-మల్లారెడ్డి, చర్లపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు చాద రవీందర్ రెడ్డి, పులిగిల్ల గ్రామకమిటీ అధ్యక్షులు బళ్ళ రమేష్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దూడ రాజు, చర్లపల్లి గ్రామా ప్రధాన కార్యదర్శి బొల్లారం బిక్షపతి, మాజీ అధ్యక్షులు అమ్మ కట్టయ్య, సీనియర్ నాయకులు కొమురయ్య, రాజయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామానికి చెందిన జాగరి పోశయ్య ఇటీవల చనిపోగా బాధిత కుటుంబాన్ని మంగళవారం జడ్పీటిసి గుడాల అరుణ భర్త శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

• వ్యవసాయ శాఖ అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాండం తొలుసు పురుగు నివారణకు రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ అన్నారు. బుధవారం మండలంలోని చీపురుపల్లి,రుద్రారం శివారులో వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలో ఈ యాసంగిలో 12వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం పొలాలు నాటు నుండి పిలక పెట్టే దశలలో ఉన్నాయన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. దీని నియంత్రణకు నాటు పెట్టిన పది రోజులకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ (బరోజ్) లేదా క్లోరంత్ర నెల్లిప్రోల్ (ఫటేర) గుళికలను ఎకరానికి నాలుగు కిలోల చొప్పున వాడుకోవాలన్నారు. లేదంటే వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం వ్యవసాయ విస్తరణ అధికారి మనీషా, రైతులు పాల్గొన్నారు,



ప్రాణాలు పోయినా భూములు ఇవ్వం

• భూపాలపల్లి ఆర్డీఓకు తాడిచెర్ల రైతుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రాణాలు పోయినా సరే తమ కుటుంబాలకు జీవనోపాధి కల్పించే బంగారు పంటలు పండే వ్యవసాయ భూములను ఆర్అండ్ఆర్ ప్లాట్స్ కేటాయింపులో భాగంగా ఇవ్వమని బాధిత రైతులు తూండ్ల రాజయ్య తూండ్ల సమ్మయ్య, తిరుపతి,ంాగం రమేష్ చెప్పారు. మంగళవారం భూపాలపల్లి ఆర్డిఓ శ్రీనివాస్, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు విరివిరిగా వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు భూ సేకరణ నిమిత్తం తాడిచెర్ల రెవెన్యూ శివారులోని ఈదులపాడులో సర్వే నెంబర్ 611లో 2-11 ఎకరాలు, సర్వే నంబర్ 612లో 3-33 ఎకరాలు, సర్వే నెంబర్ 613లో 1-20 ఎకరాలు, సర్వే నెంబర్ 683లో 0-2 గంటలు మొత్తం 7.26 ఎకరాలను రెవెన్యూ, జెన్కో అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఈనెల 3న ఓక పత్రికలో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినటు ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా మాకుటుంబాలకు జీవనోపాధి కల్పించే వ్యవసాయ భూములు బలవంతంగా లాక్కుంటే తాము రోడ్డున పడటమే కాక, ఆత్మహత్యలకైనా సిద్ధమని హెచ్చరించారు. ఇప్పటికైనా భూ సేకరణను వీరంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భాదితులకు న్యాయం చేయాలి

• ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

నవతెలంగాణ - ములుగు

సీపీఎస్ రద్దుకై, 317 జీఓ బాధితులకు న్యాయంచేయాలని జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి మద్దతు కోరారు. వెంకటాపూర్ మండలంలోని రామప్పలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ములుగు జిల్లాలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డిని ములుగు జిల్లా ఉపాధ్యాయ ఉద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సంఘం జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధుసూదన్, సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ఆదివాసి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి,పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి సుభాష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య, టీటీయూ జిల్లా అధ్యక్షుడు సర్వర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బిసి-డి నుంచి బిసి-ఏ లోకి మార్చాలి

• ముదిరాజ్ సంఘం నేతలు

నవతెలంగాణ- ములుగు

ఆర్థికంగా వెనుకబడ కులవృత్తులు నమ్ముకుని జీవిస్తున్న ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సంధ్భంగా రేవంత్ రెడ్డిని సత్కరించి, చాపల బుట్ట, వల బహూకరించారు. ముదిరాజులు రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉందని, ముదిరాజులకు వచ్చే ఎలక్షన్లో 30 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని , రాష్ట్ర బడ్జెట్లో ముదిరాజులకు వెయ్యి కోట్లు కేటాయించాలని,ముదిరాజులకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయాలనీ, వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ముదిరాజుల జనాభా ప్రతిపదికన బీ ఫామ్‌లు అందించాలన్నారు. ముదిరాజులకు చేపపిల్లలను జూన్ నెలలోనే అందించాలని అన్నారు. ప్రభుత్వం నుండి అందించే చాప పిల్లల కాంట్రాక్ట్ జిల్లాలోని మత్స్య సొసైటీలకే ఇవ్వాలని, ఏజెన్సీలో ముదిరాజ్ మత్య సొసైటీలు చేయాలన్నారు. ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు శానబాయిన వెంకట మల్లయ్య ముదిరాజ్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి చిటమట రఘు ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కుమార్ ముదిరాజ్,ములుగు మత్య సొసైటీ చైర్మన్ సాదు రఘు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, పెద్ది నర్సింహారావు, జిల్లా మత్స్య సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలను గుర్తించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బేడ బుడగ జంగాలను గుర్తించాలని బెడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తూర్పుటి రజనీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినపత్రాన్ని సమర్పించారు. తాము ఎస్సి కులస్తులమని, ఊరూరా బిక్షాటన చేసుకుంటూ, ఉల్లిగడ్డలకు పాత ఇనుప సామానులు కొంటూ, గ్రామ గ్రామాన కథలు చెప్పుకుంటూ బతికే వాళ్ళమని వివరించారు. తమను ప్రభుత్వాలు గుర్తించడం లేదని, కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే గుర్తించాలని విన్నవించారు. ప్రభుత్వం గుర్తించకుండా మాకు ఎలాంటి డబుల్ బెడ్రూం ఇల్లు, మూడు ఎకరాల భూమి,దళిత బంధు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధికంగా ఉన్న బేడ బుడగ జంగాలకు ఇవ్వకుండా మమ్మల్ని అంటరానితనంగా చూడడం జరుగుతుందన్నారు. తమను గుర్తించాలని కోరారు.

యాత్రలో పాల్గొన్న మండల నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మంగళవారం వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌లో రెండో రోజు కొనసాగింది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు రాజేందర్, నాయకులు చిందం రవి, చిరంజీవి, రమేష్, రాజు, రవిపాల్, రాజ్ కుమార్, సతీష్, జగన్, కట్టయ్య, రాజు, కొమరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పేదలకు చెందాలనే.. సీపీఐ(ఎం) పోరాటం



నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ భూములను భూకబ్జా దారుల నుంచి రక్షించి పేదలకు పంచడం కోసమే భూపోరాటం అని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు, హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మంగళవారం జూపార్క్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్-964లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూపోరాటం ప్రారంభించారు. ఎర్ర జెండాలు పాతి వారు మాట్లాడారు. ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇస్తానన్న చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని, నగరంలో యేండ్ల తరబడి నివసిస్తున్న ప్రజలు ఇంటి కిరాయి కట్ట లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూమిని రక్షించుకోవాలనే సొంత ఇండ్లు లేక ఎంతో మంది పేద ప్రజలు ఏండ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చే పరిస్థితి లేదని, ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండా నీడన పేదలకు గుడిసెలు వేయించడం జరిగిందన్నారు. మండల నాయకులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, అలకుంట్ల మల్లయ్య కంచర్ల కుమరస్వామి, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, ప్రజలు పాల్గొన్నారు.

వామపక్షాలతోనే పేదలకు న్యాయం

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ - శాయంపేట

వామపక్ష పార్టీలతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శాయంపేట మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు అరికిళ్ళ దేవయ్య, బి ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్‌తో పాటు 50 మంది మంగళవారం సీపీఐలో చేరగా వారికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నిరుపేదల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా 50 మంది పార్టీలో చేరారని తెలిపారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించడానికి భూ పోరాటం చేస్తూ, ప్రభుత్వ నుండి ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించేలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భోగి రమేష్, పోలేపాక ప్రసాద్, మోరే రవి, భోగి కన్నయ్య, మారపల్లి సారయ్య, భాస్కర్, వెంకన్న, శ్రీకాంత్, రాజకుమార్, రాజయ్య, సూర్యప్రకాష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పాల్గొన్నారు.

గండ్ర దంపతులు హాజరైతేనే మండల సభ కొనసాగుతుందా..

• 2019 నుండి 5సార్లు సభ వాయిదా



నవతెలంగాణ - శాయంపేట

మండల ప్రజల సమస్యలపై చర్చించడానికి వేదికగా ఉన్న మండల సభ 2019 నుండి ఇప్పటివరకు 5 సార్లు వాయిదా పడింది. గండ్ర దంపతులు అందుబాటులో లేక మండల సభకు రాకపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరు కాకపోవడంతో కోరం లేక మండల సభను వాయిదా వేస్తున్నారు. 2019 నుండి ఇప్పటివరకు కేవలం 11 సార్లు మాత్రమే మండల సభ కొనసాగింది. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరగాల్సిన మండల సభ ఎంపీటీసీల కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి ప్రకటించారు. 2019లో ఎంపీపీగా మెతుకు తిరుపతి రెడ్డి ఎంపిక అయినప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన మండల సభ 16 సార్లు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 11 సార్లు సభ నిర్వహణ కాగా, ఐదుసార్లు కోరం లేక వాయిదా పడింది. మండల సభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హాజరైన ప్రతిసారి మండల సభ నిర్వహించారు. గండ్ర దంపతులు అందుబాటులో లేక సమావేశానికి హాజరుకారని తెలియటంతో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవ్వరు హాజరు కావడం లేదు. అధికారులు ముందస్తు సమాచారం అందించిన, ఫోన్లో విషయం తెలపరిచిన స్థానిక ప్రజాప్రతినిధులు మండల సభకు హాజరు కాకపోతుండడంతో ఇప్పటికే ఐదు సార్లు వాయిదా వేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మండల సభను నిర్వహించి ప్రజల సమస్యలను చర్చించి పరిష్కరించేలా కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

• గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్



నవతెలంగాణ- తాడ్వాయి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రంథాలయశాఖ చైర్మన్ పోరిక గోవింద నాయక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందనాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పై నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాదయాత్రల కాకపోతే మోకాళ్ల యాత్ర చేసుకోవాలని సూచించారు. గిల్లికజ్జాలు పెట్టుకోవాలని చూసే కాంగ్రెస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. లేదంటే ప్రజలే తరిమికొడతారని అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఎవరి కోసం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వరాష్ట్రంలో ములుగు జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ జిల్లా కాబట్టి మిగతా జిల్లాల కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చి జిల్లాను అగ్రగామి ఉండేలా కృషి చేస్తున్నారని అన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం పార్లమెంట్‌లో లేవనెత్తిన పాపాన పోలేదని మండిపడ్డారు. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని ఏనాడు ప్రస్తావించలేదని ధ్వజమెత్తారు. జిల్లాలో వైద్య పరంగా అగ్రముగామిగా నిలిపారని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, మేడారం ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు కొర్రెబెల్లి శివయ్య, బంధాల సర్పంచ్ ఊకే మోహన్ రావు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ లింగ చారి, నాయకులు ఆలేటి ఇంద్రారెడ్డి, నాగమ్మ, జైపాల్ రెడ్డి, శేషగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరంను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ దామెర

దామెర మండల కేంద్రంలోని పీహెచ్సిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, సర్పంచ్ శ్రీ రామ్ రెడ్డి. ఎమ్మార్వో రియాజుద్దీన్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీఓ యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి. డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని ఏనుక పెల్లిగ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం డిఎంహెచ్ఓ శ్రీరామ్ సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ జగదీష్, సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఉన్నారు. అనంతరం నేడు రావల్లి కోట గ్రామంలో జరగనున్న కంటి వెలుగు కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగు వినియోగించుకోవాలి

ములుగు : ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం కోసమే పని చేయాలని రాయిని గూడెం సర్పంచ్ పీడబోయిన స్వామి అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో కంటి వెలుగు ప్రోగ్రాంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. కంటి వెలుగు ప్రోగ్రాం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారి శిరాజ్, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్వైజర్ ఉష, ఏఎన్ఎంలు కేశబాయి, సుజాత, ఆశాలు కవిత, రజిత, శ్యామల,స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి రెడ్డి ఉప సర్పంచ్ విజయ, అంగన్వాడి టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు 'అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు'

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ డ్రగ్స్ యాక్ట్ 1940 పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఔషధ తనిఖీ ఉమ్మడి జిల్లా సహాయసంచకులు డాక్టర్ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం హనుమకొండ జిల్లాలోని పలు షాపులను తనిఖీలు చేసి రాజ్యలక్ష్మి మాట్లాడారు. నిబంధనలను ఉల్లంఘించిన 7 మెడికల్ షాప్స్‌కు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, హనుమకొండ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జె కిరణ్‌కుమార్, భూపాలపల్లి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పావని అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్ అన్నారు. ములుగు జంక్షన్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టి ఆయన మాట్లాడారు. హన్మకొండ, వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాబూలాల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య కల్గకుండా తగు సూచనలు చేశారు. పలువురు ఆటో డ్రైవర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు గద్దల యాదగిరి ఇటీవల మరణించారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మారబోయినా రాములు, బాస్కె భద్రయ్య, రామకృష్ణ, నాగరాజు, శంకర్, కనకయ్య, స్వామి పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి

నవతెలంగాణ కాజీపేట

కాజీపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు 1985,86 పూర్వ విద్యార్థులు శ్రీరామ కృష్ణ ప్రసాద్, బండి యాదగిరి, అయ్యల దానం, తండమల్ల వేణు, సయ్యద్ బందెలి లు ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ మంగళవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్ సద్వినియోగం చేసుకొని చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలకి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు సంధ్య కుమారి, సమత, అనిత, విద్యావతి, జ్యోతి, రమణ, రామకృష్ణ, వసంత తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రమాబాయి జయంతి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రామాబాయి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ అధ్యక్షతన రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నత చదువుల కోసం వారి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు గుర్రం రాజమౌళి గురుకుంట్ల కిరణ్ ఆరేపల్లి నర్సింహ రాములు బోయిని రాజేందర్ ఈగ రవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామకృష్ణ సేవాట్రస్టు ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాడగూడెం ఎస్టీ కాలనీకి చెందిన నిరుపేద వద్ధ దంపతులైన పల్లె బిక్షం, నర్సమ్మలకు మంగళవారం శ్రీరామకృష్ణ సేవాట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు బాడిశ నాగ రమేష్ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండలంలోని రమణక్కపేట సిఎస్ఐ చర్చి కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులకు వాలీబాల్ నెట్ అందజేశారు. అనంతరం నాగ రమేష్ మాట్లాడుతూ శ్రీరామకష్ణ సేవా ట్రస్టు ఏర్పాటు చేసిన రెండేళ్లలో మధర్ థెరీసా దారిలో పయనిస్తూ ములుగు జిల్లాలోని అనేక మంది పేదలను అక్కున చేర్చుకుని ఆదుకున్నామన్నారు. అదే విధంగా వివేకానందస్వామి స్ఫూర్తితో యువతను మేలేకొలుపుతూ వారిలో క్రీడాస్ఫూర్తిని రగిలిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిక్కుల శ్రీకాంత్, సాధనపల్లి వీరయ్య, చిదరగడ్డ వెంకటరమణ, జక్క నర్సింహారావు, బియ్యని శ్రీను, తెల్ల సురేష్, ఎజ్జ రాము, పత్యం సందీప్, చిక్కుల ప్రశాంత్, చిక్కులశ్రీహరి, చిక్కుల మనోజ్ కుమార్, కమ్మగాని అరవింద్, పోలిబోయిన రవరాజు, కల్తీ రాంబాబు, కుంజ శ్రవణ్, పిట్ట వెంకటేష్, కట్ట నాగేంద్ర బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కొయ్యూర్ సెంటర్‌లో అర్ధరాత్రి కారు దహనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారిపై పోర్ట్ ఏకో స్పోర్ట్స్ కారు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున రోడ్డుపై మంటలు చెలరేగడం గమనించి నీళ్లతో చాల్లార్చే ప్రయత్నం చేశారు. సంఘటన స్థలాన్ని కొయ్యూర్ పోలీసులు పరిశీలించారు. దగ్ధమైన కారు ఎదులాపురం శ్రీనివాస్ న్యాయవాదిగా గుర్తించారు. బాధితుడు మంథని నుంచి భూపాలపల్లి వెళుతున్న క్రమంలో కొయ్యూర్ పెట్రోల్ పంపు వద్ద కారులో నుంచి పొగలు, మంటలు రావడంతో కారు ఆపి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. 100 డయల్ కు సమాచారం ఇచ్చి మరో కారులో వెళ్లినటు తెలిపారు. ప్రమాదంలో కారుతోపాటు తన మొబైల్ సైతం మంటల్లో పూర్తిగా దగ్ధమైనటు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపారు.

తాగునీటి బోరుపనుల అడ్డగింతపై గిరిజనుల ఆగ్రహం

• డీఆర్వో కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-మంగపేట



ములుగు జిల్లా మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామపం చాయతీ శనిగకుంటలో ఆదివాసీ గిరిజనులు తమ పట్టాభూమిలో తాగునీటి కోసం బోరు పను లు చేయిస్తున్న క్రమంలో ఫా రెస్టు అధికారులు అటవీభూమిలో బోరు పనులు చేస్తున్నారంటూ అడ్డుకుని పనులు నిలిపివేయడంతో ఆగ్ర హించిన గ్రామస్తులు మంగళవారం మండల కేంద్రంలోని డిప్యూటీ ఫారెస్టు రేంజర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. దశాబ్దకాలంగా గ్రామంలో తాగునీటి వసతి లేక ప్రజలతో పాటు పశువులు, మూగజీవాలు తాగునీటికి అల్లాడుతున్నాయని చెప్పగా మంత్రి సత్యవతి రాథోడ్ ఏటీడీఏ నుండి రూ.3.5 లక్షలు తాగునీటి బోరుకు మంజూరీ చేయించి పనులు చేయించారన్నారు. ఇదే క్రమంలో మరో బోరు కోసం గ్రామస్తులు విరాళంతో గ్రామానికి చెందిన తోలెం వెంకయ్య పట్టా భూమిలో రెండు రోజులుగా బోరు పనులు చేయిస్తున్నారన్నారు. ఫారెస్టు అధికారులు సోమవారం రాత్రి గ్రామానికి చేరుకుని పనులు అడ్డుకొని బోరు పనులు చేయవద్దని, ఫారెస్టు భూమి అంటూ పనులు నిలిపివేశారన్నారు. దీంతో గిరిజనులు మూకుమ్మడిగా మండల కేంద్రంలోని డిప్యూటీ ఫారెస్టు రేంజర్ కార్యాలయాన్ని ముట్టడించామన్నారు. ముట్టడికి గిరిజనులకు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణ తదితరులు మద్దతు తెలిపి మాట్లాడారు. గిరిజనులకు చెందిన రెవెన్యూ పట్టా భూమిలో బోరు వేయించుకుంటుంటే ఫారెస్టు అధికారులు ఆ భూమి తమ పరిధిలోకి వస్తుందంటూ పనులు నిలిపివేయడం దారుణమన్నారు. రెవెన్యూ పట్టాను పొందిన రైతు భూమిలో బోరువేయడాన్ని అడ్డుకున్న ఫారెస్టు అధికారుల చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. గిరిజనులకు తాగునీరు అందించడానికి అధికారులు సహకరించాలని కోరారు. లేదంటే గిరిజనుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



మండలస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామంలో కోటమణి చరణ్ స్మారకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నీని మంగళవారం ఎంపిటిసి ఆవిర్నేని ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు ప్రారంభించారు. వారం రోజుల పాటుగా టోర్నీ కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఈనెల 17న బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శివయ్య,రవి, మదుకర్, కోట సమ్మయ్య, పురుషోత్తం రావు, లింగన్నపేట రమేష్, రెవెళ్లి లింగయ్య పాల్గొన్నారు.

10న జాబ్ మేళా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కోసం ఈ నెల 10న కలెక్టరేట్లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారిణి ఉమారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రీమియర్ హెల్త్ కేర్ సర్వీస్, హెూం నర్సింగ్ సంస్థలో హెూమ్ కేర్ నర్సింగ్, హెూమ్ కేర్ టేకర్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు, హెూమ్ కేర్ నర్సింగ్‌కు ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ విద్యార్హతగా, హెూమ్ కేర్ టేకర్స్కు టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యారతగా నిర్ణయించినట్లు, ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌తో పాటు విజయవాడలో పని చేయాల్సి ఉంటుందని, ఫ్రీ అకామిడేషన్, భోజన వసతి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల వారు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈ నెల 10న ఉదయం 10:30కు హాజరు కావాలన్నారు. వివరాలకు 7995430401 నంబరులో సంప్రదించాలని సూచించారు.

నేషనల్ అథ్లెటిక్స్‌కు పెద్దనాగారం విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-నర్సింహులపేట



షాట్ పుట్ విభాగంలో జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పెద్దనాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థి రమ్య ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లయ్య ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి10 వతేదీ నుండి 12వ తేదీ వరకు బీహార్ లోని పాట్నాలో జరిగే షాట్ పుట్ క్రీడల్లో ఆమె ఆడతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సికిందర్, ఉపాధ్యాయులు రవి,లచ్చు, ఝాన్సీ, భాగ్యలక్ష్మి, రాజు, బాల, వేణు, శ్యామలలు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి

ఏఐకేఎంఎస్ డిమాండ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలు 2022లను వెంటనే రద్దు చేయాలని, ఆదివాసులను అడవి నుండి ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు జారీ చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కేసముద్రం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో అమలవుతున్న 1/70,పేసా చట్టం,అటవీ హక్కుల చట్టం లాంటి చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందని, వాటిని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఎస్కే తాజ్ పాషా, బట్టు వెంకన్న, మండల నాయకులు అన్నారపు, హనుమంతు ఎస్కే పాషా, బబ్బూరి వెంకన్న, చంద్రమౌళి, సుమన్, ఐలయ్య పాల్గొన్నారు.

సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలి

జీపీల ఆదాయానికి గండి - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి గ్రీన్ ల్యాండ్ స్థలాలో తక్షణమే సమాచార బోర్డులను ఏర్పాటు చేసి, అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలోని అమీనాపురం, కేసముద్రం స్టేషన్, విలేజ్ కేసముద్రం గ్రామపంచాయతీలలో నాలా కన్వెన్షన్ చేసే సమయంలో అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేక గ్రామపంచాయతీల ఆదాయానికి గండిపడుతుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీల పరిధిలో ఉన్నటువంటి గ్రీన్ ల్యాండ్ స్థలాల వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేసముద్రం మండల కేంద్రంలోని కేసముద్రం స్టేషన్,అమీనాపురం గ్రామాలలో పంచాయతీరాజ్ చట్టం 2018ని పటిష్టంగా అమలు చేయాలని పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులను ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

రైతులపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష

బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్

నవతెలంగాణ-గూడూరు

బంగారు తెలంగాణ అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిసారి అన్యాయమే చేస్తుందని బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్ విమర్శించారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ సంవత్సరకాలం కష్టపడి పండించే పంటను పండించడం కోసం రైతు నానా కష్టాలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రనికి నీతికి నెమ్మేరినట్టు, రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు వేసవి కాలంలో కరెంటు కోతలు పెడుతున్నారని అన్నారు అదేవిధంగా గిరిజనులకు గిరిజన బంధువు అని చెప్పి గిరిజనులను మభ్యపెడుతూ అసెంబ్లీలో గిరిజన బంధు పథకంకు నిధులు కేటాయించక పోవడం చాలా దారుణం అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు మెరుగు మల్లయ్య గౌడ్, నితిన్ రెడ్డి, ఎలమందల శ్రీనివాస్, నలగొండ అనిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామోజీ కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ తండ్రి సత్తా జి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతిచెందగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ భాగాల సంపత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య మార్కెట్ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు స్థానిక సర్పంచ్ శిరీష ఎంపీటీసీ మణెమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ పరామర్శ



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామోజీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క సారయ్య, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్సీసెల్ అధ్యక్షులు బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాహుల్, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, యూత్ అధ్యక్షులు మనోహర్,ఉప్పలయ్య, రామవరం వార్డు సభ్యుడు బాల్‌నిమహేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు



ఇటీవల భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లందు సమీపంలో రోడ్డు నర్సంపేట పట్టణానికి చెందిన వారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫోటోగ్రాఫర్స్ కళ్యాణ్, శివకోటి,రాము, అరవిందు, మృతి చెందగా వారి కుటుంబాలతో పాటు గాయపడ్డ క్రాంతి కుటుంబానికి గూడూరు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ యూనియన్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 25 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. మండలంలోని ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి సేకరించిన అమౌంటును బాధిత కుటుంబాలకు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,91,196 రూపాయలు సహాయం చేయడం జరిగిందని, ఒక్కొక్క కుటుంబానికి 1,38,500 చెక్కు రూపంలో అందించారు. గూడూరు మండలం ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అధ్యక్షులుచిన్నబోయిన లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకటేష్ కోశాధికారి, ప్రభాకర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎం కడియం పరామర్శ

నవతెలంగాణ-రఘునాథపల్లి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, లింగాల సుభాష్ చంద్ర రెడ్డి, లింగాల సతీష్ చంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఇటీవల లింగాల జగదీష్ చంద్ర రెడ్డి తల్లి సుశీల దేవి మృతి చెందారు. ఇబ్రహీంపురం గ్రామ సమీపంలో గల వ్యవసాయ క్షేత్రంలో ఆ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజొడు రాంబాబు, లోనే శ్రావణ్, చెంచు రమేష్ రెడ్డి, సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

మహాశివరాత్రి, శ్రీరామనవమి, సేవలాల్ జయంతి పండుగలపై ప్రత్యేక దృష్టి - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 12 నుండి 16 వరకు చంద్రిక అమ్మవారి ప్రతిష్ఠ కార్యక్రమంతో పాటు 17 నుండి 21 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. సిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో అభివద్ధి పనులతో పాటు సోమనాథ జ్ఞాన మందిరం కళ్యాణ మండపం మిషన్ భగీరథ కార్యాలయ పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో గల మాంగళ్య ఫంక్షన్ హాల్లో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అధ్యక్షతన జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం వర్గానికి గొప్ప చరిత్ర ఉందని పాలకుర్తి చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పురాతన ఆలయాలన్నింటినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు 100 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా తీర్చిదిద్దడంతోపాటు పర్యాటకుల కోసం 25 కోట్లతో హరిత హెూటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన మహా కవులైన బమ్మెర పోతన, పాల్కురికి సోమనాథుడు, వాల్మీకి మహర్షిలతోపాటు అనేకమంది కవులు కళాకారులను కన్న నేల పాలకుర్తి అని కొనియాడారు. టూరిజం ప్యాకేజీలో బొమ్మెర, పాలకుర్తిలో జరుగుతున్న పర్యాటక పనుల ప్రారంభానికి సీఎం కేసీఆర్‌ను తీసుకు వస్తానని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే ఆలయ బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యన్ని పాటించాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని, త్రాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణంతోపాటు పరిసర ప్రాంతాల్లో చెత్త లేకుండా చూడాలని, స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల క్యూలైన్‌ల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని, జాతర నాటికి పనులన్నింటినీ పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలతో పాటు ఈనెల 26న సేవాలాల్ జయంతి వేడుకలు, మార్చిలో శ్రీరామనవమి పండుగలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కుటుంబంతో తరలిరావాలని పిలుపునిచ్చారు. భద్రాచలం తరహాలో వలిమిడిలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతరలో పారిశుధ్యన్ని పాటించేందుకు క్లస్టర్లను ఏర్పాటు చేసి బాధ్యతలను అప్పగించాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హిందూయిజం ముసుగులో బిజెపి రాజకీయం

ఆలయాల అభివృద్ధిని విస్మరించిన బిజెపి హిందూయిజం ముసుగులో రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతుందనిమంత్రిఎర్రబెల్లి ఆరోపించారు. హిందూయిజం పేరుతో మత విద్వేషాలను రెచ్చగొడుతుంది తప్ప ఆలయాల అభివృద్ధి కోసం పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంకృషి చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోను హిందూయిజాన్ని రెచ్చగొడుతున్న బిజెపి రాజకీయ లబ్ధి కోసమే ఆరాటపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి, డిసిపి సీతారాం, వర్ధన్నపేట ఏసిపి శ్రీనివాసరావు, డిపిఓ వసంత, జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఆలయ ఈవో నందూరి రజిని కుమారిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు, సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని గోపాలగిరిలో 100ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటుపై తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యతో కలిసి రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మంగళవారం హన్మకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు. అనంతరంపరిశ్రమ ప్రాంతంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు ఏర్పాటు రూ.9 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఆయిల్ పామ్ ప్రస్తుతం 68,179 ఎకరాలలో సాగు చేయబడుతోందన్నారు.రాష్ట్రంలో ముడి పామాయిల్ ఉత్పత్తి సాలినా 45,000 మెట్రిక్ టన్నులు మాత్రమేనని,కాగా మన రాష్ట్ర జనాభాకు 3.66 లక్షల టన్నుల పామ్ ఆయిల్ అవసరమని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సాలినా ఎకరానికి 10-12 టన్నుల గెలల దిగుబడి సాధిస్తారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. ఈ పంట సాగుతో 4 ఏండ్ల నుంచి 30 ఏండ్ల వరకు నిరంతర ఆదాయం పొందవచ్చన్నారు.బ్యాంకుల ద్వారా రుణ సాయం అందుతుందన్నారు. హరిపిరాలలో 40 ఎకరాల్లో నర్సరీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తాను సైతం ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతర పంటల స్థానంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, బిఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలుష్య రహిత నగరంగా ఓరుగల్లు

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ఓరుగల్లును కాలుష్య రహిత నగరంగా తీర్చేదిదీందుకు సంఘటితంగా కృషి చేయాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మేయర్ గుండు సుధారాణి హాజరై మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎనర్జీ బిల్డింగ్ కోడ్‌ను ప్రవేశ పెట్టడం ఆనందదాయకమన్నారు. ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్, పర్యావరణ-నివాస్ సంహిత, స్మార్ట్ సిటీలు,స్మార్ట్ భవనాలు, వీధి దీపాలలో శక్తి సామర్థ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ మురుగునీటి శుద్ధి సెక్టర్లు, జీడబ్ల్యూఎంసీలో అమలు చేయుటకు చర్యలు తీసుకావాలని సూచించారు. కమర్షియల్ రెసిడెన్షియల్, భవనాల నిర్మాణాల్లో నిబంధనలను పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ముందుగా ప్రభుత్వ భవనాల్లో నిర్మాణ సమయంలో ఈ నిబంధనలను పాటించాలని అధికారులను సూచించారు. జీడబ్లుఎంసిలోని నీటి సరఫరా, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రిసిటీ విభాగాల్లో, లీకేజీలను గుర్తించుటకు, ఇంధన పొదుపు, వర్మీ కంపోస్ట్ తదితర సెక్టార్లలో ఈ వినూత్న టెక్నాలజీని అమలు చేయాలన్నారు. కొత్తగా నిర్మించనున్న పరిపాలన భవనంలో ఈ టెక్నాలజీని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఈసీబీసీ నిపుణులు సయ్యద్ ముజామిల్ అలీ, పవర్ పాయింట్స్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అనీసుర్ రషీద్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఏసిపిలు శ్రీనివాస్ రెడ్డి, బషీర్, శ్రీనివాస్, ఎల గ్రీన్ బిల్డింగ్స్ కన్సల్టెంట్ ఆదిత్య, శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని గణేష్ కుంట తండాకు వెళ్లే ప్రధాన రోడ్డును ఆనుకుని పెర్కవేడు గ్రామస్తులు కొందరు దహన సంస్కారాలు, ఖననం కార్యక్రమాలు నిర్వహిస్తుండగా తండా ప్రజలు సోమవారం ఆందోళన చేపట్టగా నవతెలంగాణ "రోడ్డు పక్కనే అంత్యక్రియలు చేయవద్దు" అనే కథనం ప్రచురితం చేయగా ఎంపిఓ తుల రాంమ్మోహన్ స్పందించారు. ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటికను పెర్కవేడు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనుషులు అనునిత్యం ప్రయాణించే రోడ్ల ప్రక్కన దహన సంస్కరాల కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు నవతెలంగాణ వివరణ కోరగా ఇలాటి దహన సంస్కారాల ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు. గ్రామస్తులు సైతం గ్రామ పంచాయతీ నిబంధనలను పాటించాలని కోరారు.

ఎస్సీ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించుటకు పేద ఎస్సీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఆర్థిక సాయం అందజేస్తున్నదని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జీవరత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అమెరిక, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా విదేశాల విశ్వవిద్యాలయాలలో చదువుతున్న వారికి ఈ పథకం కింద రూ. 20 లక్షల స్కాలర్షిప్ పొందవచ్చు, వీసా పీ కలిగి, జిఆర్ఈ, జిఎంఏటి, అర్హతతో పాటు డిగ్రీ, పీజీలో 60 శాతం మార్కులు సాధించాలి. విద్యార్థి కుటుంబం యొక్క సంవత్సర ఆదాయం అన్ని విధాల రూ.5 లక్షలు మించరాదు. కులము, ఆదాయం, నివాసం మీసేవ నుండి పొందాలి. ఒక కుటుంబం నుండి ఒక్క విద్యార్థికి మాత్రమే స్కాలర్షిప్ ఇవ్వబడుతుంది. అభ్యర్థి విద్యా అభ్యసించడానికి పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలి.అక్రిడేషన్ పొంది విదేశీ యూనివర్సిటీ అడ్మిషన్ లెటర్ పొంది ఉండాలి. ఈ పథకానికి ఆన్లైన్లో వెబ్ సైట్‌లో నిర్ణిత ప్రొఫార్మా నందు దరఖాస్తు చేసుకోవాలనీ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వరంగల్ జిల్లా అధికారి జీవరత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఐద్వా 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు స్వరాజ్యం, వీరనారి ఐలమ్మల ఫోటోలు వుండడంఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్న మాల మాట్లాడారు.ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమానికి, మహిళా రక్షణ కోసం బడ్జెట్ అంకెలకు మాత్రమే ప్రకటిస్తున్నారు.కానీ ఆ మేరకు ఖర్చు చేయడం లేదని అన్నారు. బడ్జెట్లో డ్వాక్రా, మహిళా సంఘాల పొదుపు సంఘాల వూసే లేదన్నారు. బడ్జెట్లో పేదలు నిర్మించుకున్న గుడిసె వాసులకు ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించు కోవడానికి రూ. 5 లక్షలు కేటాయించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో ఐద్వా సభ్యులు ప్రత్యూష, భవాని, జ్యోతి, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రైవేట్ పరిశ్రమలు, ఐటీ రంగాలలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత భాస్కర్ కోరారు. ఈ మేరకు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ గోపీని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పరిశ్రమలు రాజ్యాంగ పరిధిలోని పనిచేయాలన్నారు. ప్రపంచమంతా గ్లోబలైజేషన్‌గా మారి ప్రైవేట్ ఐటీ సంస్థలు తమ వాణిజ్య వ్యాపార సంస్థలను విస్తరించుకుంటున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతున్నాయన్నారు. ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఎస్సీ ఎస్టీ వర్గాల యువత ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు సౌరం కట్టయ్య, ప్రధాన కార్యదర్శి కలకోట ప్రభాకర్, కార్యదర్శి దామెర శ్యామ్ పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధి పనులను

పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలోని జీడికంటి శ్రీ వీరాచల రామచంద్రస్వామి వారి దేస్థానం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో చేస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సదరు ఏజెన్సీ సూచించారు. వీరి వెంట తహశీల్దార్ అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, ఉపేందర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ఆనంద, కుమార్ స్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : చెన్నయ్య

నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామాల అభివద్దే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారాసింగ్, సీనియర్ నాయకులు మన్నె చెన్నయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు. బడ్జెట్ కేటాయింపు అన్ని రంగాలకు న్యాయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, ఉపసర్పంచ్ దుండి ఉపేందర్, బీఆర్ఎస్ నాయకుల గంగరబోయిన యాదగిరి, నరేందర్,శ్రీరాములు, యాకూబ్, భద్రయ్య, శీవయ్య, రామచంద్రు, నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఈఎంటి, పైలెట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బయ్యారం

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ నందు ఈఎంటి, పైలెట్ ఉద్యోగ నియామకాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు నడుస్తున్న 108 వాహనాల నందు ఈఎంటి, డ్రైవర్ (పైలెట్)గా పని చేయుటకు ఆసక్తి గల వారి కోసం ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్‌కు రావాలని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ మం గళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈఎంటి అభ్యర్థులకు 20 నుండి 30 సంవత్సరాలు, డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ చేసినవారు అర్హులు. డ్రైవర్స్ వయసు 22 నుండి 35 సంవత్సరాలు ఉండాలి, ఎత్తు 5.4, హెచ్ఎంవీ, ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బ్యాడ్జ్ కలిగి ఉండి పదవ తరగతి పాసై ఉండవలెను. తెలంగాణలో ఎక్కడైనా పని చేయాల్సి ఉంటుంది. వివరాలకు 9121003246, 7330922279 నంబర్స్‌కు సంప్రదించగలరని తెలిపారు.

గుంతలను పూడ్చిన యూత్ అసోసియేషన్

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో గల రెయిన్బో యూత్ అసోసియేషన్ సంఘ సభ్యులు అక్క రాజుపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట వర్షాల కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అంకంరాజు, సంఘ సభ్యులు కలిసి మంగళవారం రోజున గుంతలను ట్రాక్టర్ల సహాయంతో గుంతల్లో మట్టి పోసి పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వవాహనదారులు రోడ్డుపై గుంతలు ఏర్పాడంతో అవస్థలు పడుతున్నారని, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు యూత్ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భోగం అనూప్, రాజు గౌడ్, అక్తర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన బదిలీపై వెళ్లిన ఎంపీడీవో శ్రీమతి విజయలక్ష్మి, ఎంపీఓ ప్రసాద్ రావు, అటెండర్లు వీరన్న, కవితలను జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, ఎంపీపీ బానోత్ సుజాత మోతీలాల్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్, నూతన ఎంపీడీవో రోజా రాణి, ఎంపీఓ చంద్ర మోహన్, జూనియర్ అసిస్టెంట్ ఇమామ్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీ షర్టులు పంపిణీ




నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించబడుతున్న క్రికెట్ క్రీడోత్సవాల్లో భాగంగా మండలంలోని చింతనెక్కొండ నుండి బరిలో ఉన్న క్రికెట్ టీమ్‌కి ముద్రబోయిన పరమేశ్వర్ జ్ఞాపకర్థంగా చింత నెక్కొండ ఎంపిటిసి ఎం.సుభాషిణి ఆధ్వర్యంలో ముద్రబోయిన కుటుంబ సభ్యుల చేతుల మీదుగా టీషర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసు, యాకయ్యప్రశాంత్ మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.







పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని కొలుకొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన గోలి రజిత పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి జనగాం జైపాల్ రెడ్డి గారి జ్ఞాపకార్థం తనవంతుగా సహకారం అందించామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం మరువలేమని, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతయ్య, నీలిమ, సురేష్, హరిబాబు,శంకర్, అంజయ్య, గోపి కిషన్, సోమల్లు, విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని జీడికల్ గ్రామంలోని జీడికంటి శ్రీ వీరాచల రామచంద్రస్వామి వారి దేస్థానం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో చేస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సదరు ఏజెన్సీ సూచించారు. వీరి వెంట తహశీల్దార్ అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్,ఉపేందర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ఆనంద, కుమార్ స్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ పెన్షనర్స్ అసోషియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెన్నార్ గార్డెన్ లో పెన్షనర్ల సమావేశంలో రాష్ట్ర కమిటీ సలహాదారులు ఇ.నర్సింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వీరస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు నెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని, పెన్షనర్లకు చెల్లించే డిఆర్, పిఆర్సీ తదితర బకాయిలను వాయిదాలలో కాకుండ ఒకే సారి ఏక మొత్తంగా చెల్లించాలన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కారంలో అవినీతికి ఆస్కారం లేకుండ పరిష్కారమయ్యేంత వరకు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించగా వారు ప్రకటించారు. స్టేట్ గవర్నమెంటు పెన్షనర్స్ అసోషియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఇ.జగ్గారెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బి. శంకరయ్య, కార్యదర్శులుగా సిహెచ్.నర్సింహారెడ్డి, సిహెచ్. ప్రసాద్, కె.అంజయ్య, కోశాధికారి డి నరసింహారెడ్డి, సలహాదారులుగా జిఎ.రాంరెడ్డి,వి.పద్మారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా బాధ్యులు సుధీర్ బాబు, సింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలగణపురం

గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించిందని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మండలం నెల్లుట్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రూ. 30.00 లక్షల ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులు తో చేపట్టిన నూతన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్య అతిధులు తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య మంగళవారం శంఖుస్థాపనలు చేశారు. ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా.రాజయ్య కార్యక్రమాన్ని ఉద్యేశించి మాట్లాడారు. మండలంలోని కిష్టగూడెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణం, చీటూరు గ్రామంలో 10లక్షల రూపాయల సిసి రోడ్డు, వడ్డిచర్ల గ్రామంలో 10లక్షల రూపాయల సిసి రోడ్డు రామచంద్రగూడెం గ్రామంలో20లక్షల రూపాయల గ్రామ పంచాయతీ భవనం,10లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నెల్లుట్లలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 మందికి లేబర్ కార్డ్స్ ఎమ్మెల్యే డా.రాజయ్య పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి సర్పంచులు లోనే భవాని రాంబాబు మల్లేశం కృష్ణ వాణి, సురేందర్ రెడ్డి, గణపతి, ఎంపిటిసిలు రజిత ఉపేందర్, సోమలక్ష్మి సిద్దులు, మంగమ్మ, కిరణ్‌కుమార్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాగేందర్, ఉపేందర్ రెడ్డి, రాజు, రామచందర్, కుమారస్వామి తాసిల్దార్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో రాణించాలి

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

యువత అన్ని రంగాలలో రాణించాలని తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మంగళ వారంకనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలోని కీవీఆర్ రిసార్ట్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నీ రంగాల వారికి ప్రాధాన్యత ఇస్తూ, చేయూత అందిస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, బెల్లపు వెంకటస్వామి, సర్పంచ్ సురేష్ కుమార్, గోవిందు ఆనందం, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు మాతంగి కుమార్, యూత్ నాయకులు గుండె మల్లేశం, గాదె రాజు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్రామాభివద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఎంపీఓ సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని శివుని పల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి చిరంజీవి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 పనుల ప్రణాళిక చేసినట్లు పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, పన్నుల వసూలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని ప్రజా సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూర్ల విష్ణు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో ఫైర్ స్టేషన్ ఇవ్వండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం



మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కోరారు. మంగళవారం హైదరాబాదులో హోంమంత్రి మహమూద్ అలీకి వినతి పత్రం సమర్పించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఒకటే ఫైర్ స్టేషన్ ఉన్నదని నియోజకవర్గంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఇబ్బంది జరుగుతుందని అన్నారు. ఒకే ఒక స్టేషన్ ఉన్న అందు వల్ల ఈ ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు దూరాబరం మూలంగా వెళ్ళలేని పరిస్థితి ఎలా ఉందని అన్నారు. కేసముద్రంలో ఫైర్ స్టేషన్ ఉంటే గూడూరు నెల్లికుదురు నెక్కొండ కొత్తగూడ గంగారం ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. లక్షల ఆస్తిని కాపాడిన వాళ్ళవుతామని అన్నారు. తక్షణం ఫైర్ స్టేషన్ ఇప్పించాలని హోం మంత్రిని ఎమ్మెల్యే శంకర్ నాయక్ కోరారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో ఉన్న ఎస్టీ బాయ్స్ కళాశాల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న గిరిజన బాయ్స్ వసతిగృహం సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజుల నుండి వర్కర్లు రాకుండా విద్యార్థుల చేత వంటలు చేపిస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్టీ కాలేజ్ హాస్టల్‌కి సొంతభవనం ఏర్పాటు చేయాలని అనేకసార్లు ధర్నా నిర్వహించిన అధికారులు నిమ్మకునేరేతి నట్టు వ్యవహరించడం సిగ్గుచేటని కళాశాల వసతి గృహానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ సింహాద్రి, బానోత్ ఉపేందర్, రఘు, నరేష్, సాగర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బొక్క ప్రవీణ్..!

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాలు ఇప్పిస్తానని భీమారానికి చెందిన బొక్క ప్రవీణ్ లక్షల్లో దండుకొని కాంట్రాక్టు ఉద్యోగాలు ఇప్పించకపో యేసరికి బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడంతో బొక్క ప్రవీణ్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో బల్దియాలో 452 పారిశుద్ధ్య కార్మికులఉద్యోగాలు భర్తీ చేయుటకు అప్పటి మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు ఉన్నప్పుడు కాంట్రాక్ట్ విధానంలో పరిశుద్ధ కార్మికుల నియామకాలు జరిగాయి. కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దగ్గర లక్షల్లో డబ్బులు దండుకొని కొన్ని రోజులపాటు విధులు కూడా నిర్వర్తించారు. ఆ తరువాత 452 కంటే ఎక్కువ మందిని నియామకం అయ్యారని, అందులో కొంతమందిని విధుల నుండి తొలగించడం వలన వారు పోలీస్ స్టేషన్లో వెళ్లి ఫిర్యాదులు చేశారని సమాచారం. అదేవిధంగా కొంతమంది అప్పటి కార్పొరేటర్లు కూడా కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేశారని అందులో ఉద్యోగాలురాని కొంత మందికి డబ్బులుతిరిగి ఇచ్చారని కొంతమంది గుసగుసలాడుకుంటున్నారు. కానీ బొక్క ప్రవీణ్ బాధితులకు డబ్బులు ఇవ్వక పోయేసరికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారని సమాచారం. కాంట్రాక్ట్ ఉద్యోగాల నియామకాల దందాలో ఎంత మంది కార్పొరేటర్లు,అధికారులు,కాంట్రాక్టర్‌ల ప్రమేయంఉందో..? లేదో..? తెలిసేందుకు విచారణ పూర్తి అయ్యే వరకు వేచి చూడాల్సిందే.

మనఊరు-మనబడి పాఠశాలలను.... ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి : కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

మనఊరు-మనబడి పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె శశాంక అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మనఊరు-మనబడి పాఠశాలల అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మనఊరు-మనబడి క్రింద 316 పాఠశాలలకుగాను 32 మాత్రమే పనులు పూర్తి అయ్యాయని మిగతా పాఠశాలలు త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా గ్రౌండింగ్ అయినటువంటి పాఠశాలల పనులు ఎంత వరకు పని జరుగుతున్నాయని,అవిఏస్టేజిలో ఉన్నాయి అన్నది మండలాల వారీగా ఏఈలు, ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రతివారం పనుల పర్యవేక్షణ చేసి సాధ్యమైనంత వరకు మనఊరు.మనబడి పాఠశాలలను ప్రారంభించడానికి తయారు చేయాలని, పాఠశాలల్లో అభివృద్ధి పనులలో భాగంగా అవసరమైన టైల్స్, డైనింగ్ హాల్, త్రాగునీరు,గ్రీన్ బోర్డ్స్, డెస్క్ లు, నేమ్ బోర్డ్స్, బ్యూటిఫికేషన్ పనులు, వర్షపు నీటిని నిల్వ చేయడానికి ప్రదేశాలను, పూర్తి చేసే పనులకు సంబంధించి మండల అధికారులు తనిఖీలు చేపట్టి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సివిల్ వర్క్స్ ఎన్ని పాఠశాలలు పూర్తి అయినవి, పెండింగ్ లో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల బ్యూటిఫికేషన్ పై విద్యా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పూర్తి చేసిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమీక్ష నిర్వహించుకునే విధంగా చూసుకోవాలని సూచించారు. మనఊరు మనబడి అభివృద్ధి పనులలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపట్టే పనులు పూర్తి చేయాలన్నారు. సివిల్ పనులు పూర్తి అయిన పాఠశాలకు పెయింటింగ్ పనులు త్వరగా పూర్తిచేసి అప్పచెప్పాలని పెయింటింగ్ సభ్యులకు తెలిపారు. పనులు పూర్తయిన వాటిని నిర్దేశించిన స్ప్రెడ్ షీటులో పంపించాలని అది ప్రతి ఒక్క అధికారి పంపే విధముగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్, పంచాయతీ రాజ్ అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు, ఎం.ఈ.ఓలు,పెయింటింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమంపై ఊసేత్తని బడ్జెట్

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2,90,396 కోట్ల బడ్జెట్లో 95 లక్షల కుటుంబాలకు సేవలందిస్తున్న ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్, హమాలి, భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల ఊసే లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. మంగళవారం సిఐటియు జిల్లా కేంద్రం బాధ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాను నింపే కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు గురించి బడ్జెట్లో ప్రస్తావనలేదన్నారు. గత బడ్జెట్లో భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటార్ సైకిళ్ల ఇస్తామని ప్రకటించి నేటి బడ్జెట్లో విస్మరించారని తెలిపారు. అంగన్వాడి, ఆశ వర్కర్ల సేవలు అద్భుతంగా ఉన్నాయని మాటలతో ఊరించడమే తప్ప వీరి సంక్షేమానికి అదనపు నిధులు కేటాయించ లేదన్నారు. ఆర్టీసీ, మిషన్ భగీరథ పథకాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడం అంటే సిబ్బంది సంక్షేమం గురించి పట్టించుకోక పోవడమేనని తెలిపారు.రాష్ట్రంలో తక్కువవేతనాలు పొందుతున్న కార్మికుల కొనుగోలు శక్తి పెంపుదలకు, కార్మిక వర్గ అభ్యున్నతికి, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్లో సవరణలు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, బండ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి : రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటించిన సందర్భంగా తొర్రూరు మున్సిపల్ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తిలో కలిసి 25 కోట్లు మంజూరు చేయించినందుకు వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పట్టణాన్ని మరింత అభివద్ధి చేస్తామన్నారు. తొర్రూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి సుమారు 11 కోటతో సుమారు 10 కిలోమీటర్‌ల మేర రోడ్ నిర్మాణం చేపట్టా మన్నారు. మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ రానున్న రోజుల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే అన్ని వార్డులలో పనులు పూర్తి చేశామన్నారు. ఇప్పటికే మంత్రి సహకారంతో మోడల్ మార్కెట్ పనులు కూడా పూర్తయ్యాయని త్వరలో ప్రారంభోత్సవం కూడా జరుగుతుందన్నారు. కనీవినీ ఎరగని రీతిలో యతి రాజారావు పార్క్ నిర్మాణం కూడా పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, వైద్య వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన స్వచ్ఛమైన నీటిని ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తుణం రోజా, సంగీత రవి, యమునా జంప్స, సునీత జైసింగ్, గజానంద్, అలివేలు, రేవతి శంకర్, నాగజ్యోతి నాగరాజు, గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, మాధవి అనిల్, కోఆప్షన్ మెంబెర్స్. యంకథ నర్సయ్య, జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్, జల్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి ఎంపీటీసీ లక్ష్మణ్ తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని నాగారం గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి వేలకొద్దీ ఖర్చు పెట్టి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వెంకటేశాలు సూపర్వైజర్లు శ్రీనివాస్ రవి వంగమ్మ రోజా అలివేలు ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు జరిపితే కఠిన చర్యలు

కొత్త ఇండ్ల నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ - మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



మున్సిపల్ పరిధిలో గృహాలు నిర్మించుకునే వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకొని పూర్తి అనుమతులు పొందిన తర్వాతనే నిర్మాణాలు ప్రారంభించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో నిర్మాణం అవుతున్న కొత్త ఇండ్ల నిర్మాణాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న మని తెలిపారు. తొర్రూర్‌లో ఉన్న కొత్తగా నిర్మిస్తున్న 15 వార్డ్ 14 వార్డ్‌లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని, సర్వి నగర్, మెయిన్ రోడ్‌ల పైన నూతనంగా నిర్మస్తున్న 11 ఇండ్లను పరిశీలించామన్నారు. అందులో 4 ఆన్లైన్ పర్మిషన్ తీసుకున్న రనారని, 3 సేటెబ్యాక్ లేకుండా నిర్మిస్తున్న ఇండ్లకు నోటీస్ జారీ చేస్తామన్నారు. నోటీస్ ముట్టిన మూడు రోజులలో రి అడ్జెస్ట్ కాకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం 25 రెట్లు జరిమానా విదిచడం జరుగుతుందన్నారు. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. ఆన్లైన్లోపర్మిషన్ తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలని లేకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం బారి జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్, చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ నిషేధించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ ఏఈ రంజిత్, హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఫిబ్రవరి 5న నిర్వహించిన నేషనల్ కరాటే పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ సాధించి కాటాస్ విభాగంలో ఐదు బంగారు, ఐదు వెండి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. మంగళవారం విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మోడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థులు సారా, హన్సిక, మలాన్ని, సహస్ర లోహిత్, ఆంతర్య, విద్యా శ్రీ, రుద్రాన్స్, ప్రణవ్, మలాన్ని, కీర్తిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సాయి పవన్ ప్రిన్సిపాల్ దాసరి మధు వైస్ ప్రిన్సిపాల్ భార్గవి పాల్గొన్నారు.



అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలు 2022లను వెంటనే రద్దు చేయాలని, ఆదివాసులను అడవి నుండి ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు జారీ చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్, ఏఐకేఏస్, ఏఐపికెఎస్‌ల ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండల తహసీల్దార్ నాగభవానికి వినతి పత్రం సమర్పించడంతో పాటు అటవీ సౌరక్షణ నియమాల పత్రం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు గుజ్జు దేవేందర్, ఏఐపీకేఎస్ బాధ్యులు పి.యాకయ్యలు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో అమలవుతున్న 1/70 ,పేసా చట్టం ,అటవీ హక్కుల చట్టం లాంటి చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందని, వాటిని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే తాజ్ పాషా, సంద వెంకన్న, జంగిల్ సోంనర్సయ్య, కొలిపాక ఐలయ్య, చిల్ల ఉప్పలయ్య, నల్ల సుధాకర్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో నిర్మిస్తున్న ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా రూ.25 వేలు ఆర్థిక సాయం గ్రామ ముదిరాజుల సంఘం అధ్యక్షుడు మంద వెంకన్నకు మంగళవారం అందజేశారు. దామోదర్ రెడ్డి దంపతులు ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వడం పట్ల ముదిరాజుల సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బొల్లం రమేష్,గ్రామ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,ముదిరాజ్ సంఘం సభ్యులు మంద రామనర్సయ్య, దాసరోజు భిక్షపతి తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్లో కరెంట్ సమస్యను పరిష్కంచాలి

నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట మోడల్ స్కూల్ హాస్టల్‌లో నెలకొన్న కరెంటు సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయంల నయాబ్ తాసిల్దార్ సంజీవకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దాదాపు హాస్టల్ తెలిసి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కూడా అధికారులు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. హాస్టల్లో కరెంటు సౌకర్యం లేకపోవడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థుల చాలా తక్కువగా ఉంది అన్నారు. దాంతోపాటు హాస్టల్ సౌకర్యం లేక చాలామంది విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హాస్టల్లో షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల వైరింగ్ మొత్తం కాలిపోయిందని భవిష్యత్తులో ఇది హాస్టల్ మొత్తం జరిగే విధంగా అన్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అఖిల్ యశ్వంత్ మహేష్ నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ఆందోళన

నవతెలంగాణ-జనగామ

నిరుపేద మైనార్టీలందరికీ ప్రభుత్వం రుణాలు అందించాలని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మైనార్టీ ముస్లింలు ఆందోళన చేశారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు బ్యాంకు లింకేజీ మైనార్టీ సబ్సిడీ రుణాల కోసం మంగళవారం జనగాం మున్సిపాలిటీలో అధికారులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో మూడు యూనిట్లకు రుణాలు అందించేందుకు ప్రకటించగా అందుకోసం 262 మంది మైనార్టీ ముస్లింలు దరఖాస్తు చేసుకున్నారు. వేల సంఖ్యలో ఉన్న నిరుపేద మైనార్టీ ముస్లింలకు మూడు యూనిట్లు సరిపోవు అని ఇంటర్వ్యూకు హాజరైన ముస్లింలు ఆందోళనకు దిగారు. నిరుపేద ముస్లింల అందరికీ ప్రభుత్వం రుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు ఎండి జమాల్ షరీఫ్ ఎండి మాజీ నువ్వు మాట్లాడుతూ జిల్లా మొత్తంలో మైనార్టీల కోసం 20 యూనిట్లు ఎలా సరిపోతాయని వారు ప్రశ్నించారు. జనగామ పట్టణములు అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీలు ఉన్నారని అందులో వేల సంఖ్యలో నిరుపేద ముస్లింలు ఉన్నారని వారందరికీ సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు ఎండి సిరాజ్, కాసిం, మోసీ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం - ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధి నందు వివిధ ఎక్సైజ్ నేరాలందు సీజు చేయబడిన టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలను ఈనెల 9న వేలం వెయ్యడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 11 గంటలకు మహబూబాబాద్ జిల్లా మధ్య నిషేధ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో వేలం వేయబడుతుంది అని, ఆసక్తి గలవారు మిగతా వివరాల కొరకు తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించాలని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

గుడుంబా తరలిస్తున్న మహిళ పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ నిషేధిత గుడుంబా తరలిస్తున్న మహిళలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద కిష్టాపురం పంచాయతీ అంజనా పురం గ్రామానికి చెందిన బానోత్ పద్మ అనే మహిళ ద్విచక్ర వాహనంపై గుడుంబా తరలిస్తున్న క్రమంలో అదుపులోకి తీసుకుని 12 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భాషా ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

భాష ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని భాష ఉపాధ్యాయుల సంఘం నాయకులు మడిపల్లి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో బతుకమ్మతో భాషోపాధ్యాయులు, పి.ఈ.టిలు నిరసన వ్యక్తం చేశారు. రమేష్ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భాష పండితుల ప్రధాన డిమాండ్ అప్గ్రేడేషన్ అని అన్నారు.గత వారం రోజుల నుండి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పండిత జేఏసీ తెలంగాణ రాష్ట్రం పిలుపు మేరకు కార్యాచరణలో భాగంగా అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులతో పాటు మాకు (భాషా పండితులకు) కూడా పదోన్నతులు వర్తించే విధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మడిపెల్లి రమేష్, కొలిపాక శ్రీనివాస్, ఎస్.సోనీ మాడిశెట్టి సూర్య,మహేశ్వరి, ప్రకాష్, రాములు,పద్మావతి, యాకమ్మ, వాణి దేవి, తండా హరీష్ గౌడ్, యుగంధర్, మహమ్మద్ షేక్ అలీ, రమేష్, వీరభద్రం, కవిత, తిరుమల బిక్షం, భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై హర్షం

నవతెలంగాణ-నర్సంపేట

వేతనాల పెంపుపై మధ్యాహ్న భోజన కార్మికులకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల చిత్ర పటానికి పాలభిషేకం చేశారు.మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయ వీధిలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్టీయు రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, బీఆర్టీ యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 వలే ప్రభుత్వ పాఠశాలల్లో 54 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్ప టి వరకు రూ.ఒక వెయ్యి గౌరవ వేతనం రూ.3వేలకు పెంచుతూ జివో 8ని విడుదల చేసిందని తెలిపారు.మధ్యాహ్న భోజనం పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తుందన్నారు.కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వమే అత్యధికంగా ఖర్చు పెడుతుందన్నారు. కార్మికులకు కేంద్రం కేవలం రూ.600లు మాత్రమే ఇస్తుందని దీన్ని 60 శాతం వాటాగా వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫలితంగా ప్రభుత్వం గుర్తించి ఈ మేరకు వేతనాలను పెంచిందని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఇమ్మడి పద్మ, నాయకురాలు రాపాకమాణిక్యం,కొత్త పద్మ, నాగిశెట్టి స్వరూప, తడుగుల ఏలిషా, గాండ్ల పూలమ్మ, ఆకుల సరోజన, భాగ్యలక్ష్మి, గండు శ్రీదేవి, సామల స్వర్ణలత, దేవరబోయిన సునిత తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌ల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్సంపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు ఫొటో గ్రాఫర్‌లకు చెందిన కుటుంబాలకు, చికిత్స తీసుకుంటున్న ఒక ఫొటో గ్రాఫర్‌కు ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం పట్టణానికి చెందిన శివకోటి, కళ్యాణ్, గాయపడిన క్రాంతి రణదేవ్ కుటుంబాలను అసోసియేషన్ బాధ్యులు సందర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. ఒక్కోకరి కుటుంబానికి రూ.1,38,500ల చొప్పున ఫిక్స్ డిపాజిట్ రూపేణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు సూరి బాబు, కమిటీ సభ్యులు బిల్లరమేష్, దయాకర్, సత్యం, శ్యామ్, డివిజన్ కమిటీ సభ్యులు మండ కార్తిక్, పడాల మురళీ, సురేష్, విష్ణు, శేఖర్, సంతోష్, అమరేష్, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, గూడూరు మండలాధ్యక్షులు పట్ట రాజు, శ్యామ్, రఘువీర్, లక్ష్మణ్, వెంకట్, ప్రభాకర్, రాణా, అనిల్, సోమేశ్వర్, కన్నయ్య భాస్కర్, అఖిల్, వెంకట్ పాల్గొన్నారు. కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర కమిటీ సభ్యులకు, ఇల్లందు ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కజొన్న చేనుపై అడవి పందుల బీభత్సం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానగరం గ్రామ పరిధిలోని పలు మొక్కజొన్న చేనులపై అడవి పందులు బీభత్సం సష్టిస్తున్నాయి రెండు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన కోమండ్ల రమణారెడ్డి కోమండ్ల సురేందర్ రెడ్డిలకు చెందిన మొక్కజొన్న చేను రెండు ఎకరాలపై అడవి పందులు దాడులు సృష్టించి పూర్తిగా ధ్వంసం చేశాయి. ఇదే క్రమంలో సోమవారం రాత్రి మామునూరు కరుణాకర్ చెందిన ఎకరంన్నర మొక్కజొన్న చేనును పూర్తిగా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. దారం సోప్సోత్ భాషకు చెందిన ఎకరం 10 గుంటల భూమిలో ఉన్న మొక్కజొన్న చేనుపై అడవి పందులు బీభత్సం సృష్టించడంతో చేతికి వస్తున్న మొక్కజొన్న సీను పూర్తిగా ధ్వంసం అయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవి పందుల దాడుల నుండి రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు.

నిరుపేద ఇంటి వద్దనే రిజిస్ట్రేషన్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రైతు ఇంటికెళ్లి మానవత్వం చాటుకొని ఇంటి వద్దనే రిజిస్టర్ చేసి సమత కాదాలను అందించిన తహసిల్దార్ యోగేశ్వర పట్ల కుటుంబ సభ్యులు హర్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆయన సబ్ రిజిస్టర్ యోగేశ్వరరావు మాట్లాడుతూ రైతు వారి పేరా స్లాట్ బుక్ చేసుకోవడం వల్ల అతను అనారోగ్యంతో మంచాల పడి ఉండి తాసిల్దార్ కార్యాలయానికి రాలేకపోతున్నాను మేము నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులమని చెప్పడంతో వెంటనే ఆ తాసిల్దార్ యోగేశ్వరరావు మానవత్వం చాటుకొని మానవత ధృక్పథంతో సరే మీ ఇంటికి వచ్చి రిజిస్టర్ చేస్తానని హామీ ఇచ్చి బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి వచ్చి ఆ రైతు కుటుంబాన్ని సందర్శించి వారిని పరిశీలించి అక్కడే రిజిస్టర్ చేసి సంబంధిత కాగితాలను కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.



అధికారుల లోపమా..? ప్రభుత్వ సరఫరా శాపమా..?

విద్యుత్ సరఫరా లేక ఎండు తున్న పంటలు - 24 గంటల విద్యుత్ సరఫరా ఉత్త మాటే నా?



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చివరి పంట భూములకు సాగు నీరు అందిస్తామని వాగ్దానము చేసి వాటిని అమలు చేయడం లో చిత్తశుద్ధి లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటివల కాలంలో మండల వ్యాప్తంగా సాగు భూములకు కరెంటు కొతల వలన మోటార్లు పూర్తి స్థాయిలో నడవక పోవడంతో సాగు నీరు అందగ పంటలు ఎండి పోతున్నాయి.ఒక పక్క ఉచిత కరెంటు అని ఈ కరెంటు సరఫరా 24 గంటలు ఇస్తామని గొప్ప లు చెప్పుతున్న క్రింది స్థాయిలో మాత్రం సన్నకారు, చిన్నకారు రైతులు విద్యుత్ సరఫరా తో అనేక అవస్థలు పడుతున్నారు.యాసంగి వరి పంటలు, మొక్క జొన్న పంటలు, మిర్చి,పత్తి పంటలు వేసినా రైతులు కరెంటు కొతల వలన సాగునీరు అందక పంటలు ఎండి పోతున్నాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో పగలు సరఫరా చేసిన విద్యుత్ ను ఇప్పుడు రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 4గంటల మధ్యన త్రీపేస్ సరఫరా ఇస్తుండటంతో రైతులు రాత్రి సమయంలో సాగు భూములలోకి వెళ్ళి పంట పొలాలకు నీరు కట్టడానికి వెళ్లడానికి రైతులు అవస్థలు వర్ణతీతంగా ఉన్నాయి. చెరువులలో నీరు లేక చిన్న చిన్న వ్యవసాయ బావులు, మోటార్లను నమ్ముకుని పంటలు వేసుకున్న మండల రైతాంగం విద్యుత్ సరఫరాలో అంతరాయం వలన నష్టపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. విద్యుత్ అధికారులు మధ్యాహ్నం సమయంలో రెండు 3-4 గంటల మాత్రమే త్రీ పేస్ కరెంటు సరఫరా చేస్తుండటంతో లక్షల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని మండల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల పాటు మిర్చిలో అంతుచిక్కని వైరస్ సోకి పూర్తి స్థాయిలో పంటలు చేతి అందకుండా నష్ట పోయిన రైతులు ఈ సంవత్సరం అయిన పంటలు పండి అప్పులు తీరుతాయని భావిస్తున్న రైతులకు మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా కరెంటు సరఫరా ఉందని సన్న,చిన్నకారు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తామని పదే పదే చెప్పి గత మూడు వారాల నుండి రాత్రి సమయాల్లో కరెంటు ఇవ్వడం పగలు సుమారుగా 4 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు.24 గంటల కరెంటును నమ్ముకుని పంటలు వేసుకున్న రైతుల పరిస్థితి ఇప్పు డు ప్రశ్నార్ధకంగా మారిందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల లోపమా..? పై నుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం మో...? తెలియదు కానీ ఇక్కడ నష్టపోయేది అన్న దాతలు మాత్రమే. ఇకనైనా ప్రభుత్వం, విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు 24 ఉచిత విద్యుత్ సరఫరా చేసి పంటలు నష్టపోకుండా ఆదుకోవాలని మండల రైతాంగం, వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు కోరుతున్నాయి.

ఈ విషయమై ఎఇ మహేందర్ బాబును వివరణ కోరగా పై నుండి విద్యుత్ సప్లై కారణంగా రైతులకు రాత్రి సమయంలో త్రీపేస్ ఇస్తున్నాము. రైతులు ఆటోమేటిక్ స్టాటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా లోడ్ అధికంగా పడి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. రైతులు మోటార్ల దగ్గర స్టాటర్లను తొలగించుకొని కెపాసిటర్‌లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కొంత అధిక లోడ్ భారం తగ్గుతుంది.



మాళోత్ వెంకట్ లాల్

బాధ్యతారహితంగా సమాధానం చెబుతున్న అధికారులు

24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం చెప్పినా క్షేత్ర స్థాయిలో విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలకు నీరు అందడం లేదు. కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులను అడిగితే పొంతనలేని సమాధానం చెప్పుతున్నారు. పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా చేయకుంటే రైతులతో అందోళన చేస్తాం.



కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి

రైతుల పంటలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి

24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో రైతులు ఆశపడి లక్షల రూపాయలు పంటలకు పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు నీటి సరఫరా లేకపోవడంతో పంటలు ఎండిపోయి సన్న,చిన్నకారు రైతులు పంటలు నష్టపోయే ప్రమాదం ఉంది.పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా చేసి ఎండుతున్న రైతుల పంటలను కాపాడాలి.

నిర్లక్ష్యంగా గ్రంథాలయం

కన్నెత్తి చూడని ప్రజాప్రతినిధులు, అధికారులు - అద్దె భవనంలో కొనసాగుతున్న వైనం





నవతెలంగాణ-గూడూరు

చదువుల తల్లి పుట్టినిల్లు గ్రంథాలయం నిర్లక్ష్య ధోరణికి గురవుతోంది...పట్టించుకోవాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడకపోవడంతో అద్దె భవనంలో నేటికీ కొనసాగుతుంది నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రంథాలయం పై **'నవతెలంగాణ'** అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఏజెన్సీలోని యువతకు మేధావులకు ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో 1986లో శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో గ్రంథాలయం అప్పట్లో అధికారికంగా ప్రారంభించారు. 1986 నుండి 2016 వరకు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోనే ఓ గదిలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో గది పూర్తిగా కురవడంతో గ్రంథాలయంలో ఉన్న నవలలు పుస్తకాలు తడుస్తుండడంతో బస్టాండుకు సమీపంలో అందరికీ అందుబాటులోఉండే విధంగా అద్దె భవనం తీసుకొని రేకుల షెడ్డులో 2017 నుండి నేటి వరకు కొనసాగిస్తున్నారు. గూడూరులో గ్రంథాలయం ఉన్నప్పటికీ అందరికీ అసౌకర్యంగా నిలిచింది సొంత భవనం లేకపోవడంతో పాఠకులు వెళ్లినప్పుడు కూర్చోవడానికి కూడా వీలులేకుండా ఉండడంతో గ్రంథాలయం వైపు ఎవలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రంథాలయంలో గ్రూప్స్ మెటీరియల్, సివిల్స్ మెటీరియల్, జేఎల్ మెటీరియల్, పోటీ పరీక్షల అన్ని రకాల పుస్తకాలు, నవలలు హిందీ, ఇంగ్లీష్ పేపర్లు అందుబాటులో ఉంటాయి. గ్రంథాలయం అంటే విశాలంగా గదులు చదువుకునే విధంగా ఆళ్ల దగ్గరగా ఉండాలి కానీ అలాంటి పరిస్థితి లేకపోవడంతో గ్రంథాలయం దిక్కే చూడలేని పరిస్థితి నెలకొంది. గ్రంథాలయం పరిస్థితిని ఇటీవల మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు వివరించారు. మండల కేంద్రంలోని జెడ్పిటిఎస్ పాఠశాల ఆవరణంలో గ్రంథాలయం నిర్మిస్తే బాగుంటుందని సూచించారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ ఆల్లాదకరమైన గ్రంథాలయం ఏర్పాటు చేసి మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా డిజిటల్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు.రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నిర్మించిన ఘనత చైర్మన్‌కు దక్కింది.అదే గ్రామంలో గూడూరు మండల కేంద్రంలో కూడా సొంత భవనం నిర్మించాలని గూడూరు మండల ప్రజలు యువకులు ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు మేధావులు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరుతున్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

శివరాత్రి సాయిలు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు



మండల కేంద్రంలో గ్రంథాలయం నిర్మాణానికి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మండల కేంద్రంలో అద్దె భవనంలో కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయం కొనసాగుతున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని తక్షణమే భూసేకరణ చేసిపాఠకులకు అనుకూలంగా సొంత భవనం నిర్మించాలని కోరుతున్నారు.

సొంత భవనం నిర్మించాలి : బట్టు సారయ్య



ఏళ్ల తరబడి అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించాలని,ఏజెన్సీలో యువతకు చాలా ఉపయోగకరంగా ఉండే గ్రంథాలయానికి సొంత భవనం లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

భవననిర్మాణంపై ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి వీడాలి..

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి స్వామి



మండల కేంద్రంలో గ్రంథాలయం సొంత భవనం నిర్మాణం పై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలని, తక్షణమే ఏజెన్సీలోని యువతకు మేధావులకు పాఠకులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో భూ సేకరణ చేసి నిధులు కేటాయించి కావలసిన వసతులతో అహల్లాదకరమైన గ్రంథాలయం నిర్మించాలని కోరుతున్నారు.

గ్రంథాలయ పరిస్థితిని అధికారులకు తెలియజేశాం

మెరుగు నరేష్, లైబ్రేరియన్ గూడూరు



గ్రంథాలయ నిర్వహణ పరిస్థితిని అధికారులకు తెలియజేశాం. సొంత భావన నిర్మాణం కోసం కృషి చేస్తున్నామని, గ్రంథాలయం అద్దె భవనంలో కొనసాగడం వల్ల మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందిగా మారుతుందని,త్వరలో సమస్య పరిష్కారం అయ్యేలా లైబ్రేరియన్ శాఖ నుండి కృషి చేస్తుమని తెలిపారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మడిపడిగ చంద్రశేఖర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మడిపడిగ చంద్రశేఖర్‌ను బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, ఎన్నికకు సహకరించిన బహుజన్ సమాజ్ పార్టీ నీర్మాల రత్నం, వెంకట స్వామిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కిసాన్ కో-ఆర్డినేటర్‌గా జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గారి నివాసంలో జనగామ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డిలి బిసి సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వేణు వందన, బచన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంచే వెంకట్ రెడ్డి,బచ్చన్నపేట మండలటౌన్ అధ్యక్షుడు మహాత్మా చారీ, మండల నాయకులూ చొప్పరి కొమురయ్య నియామక పత్రన్ని అందించారు. అనంతరం జంగిటి నరేష్ మాట్లాడుతూ నాకు జనగామ నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్‌గా అవకాశం ఇచ్చిన టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిదిగొండ శ్రీనివాస్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, బిసిసెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, బచన్నపేట మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మహాత్మా చారీకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం పని చేస్తానని రైతు సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. నారాయణపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీకి పరీదే శ్రీనివాస్, బండ్ల ఉపాచారి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యావాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ కార్యాలయంలో ఫిబ్రవరి 12వ తేదీన జరిగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి, భారీ భోగ్ భండారో కార్యక్రమం హైదరాబాద్ బంజారా భవన్‌లో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవాలాల్ మహారాజ్ వాల్ పోస్టర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జర్పుల శ్రీను నాయక్, గౌరవ సలహాదారులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్, సర్పంచ్ బొడ రమేష్ నాయక్, మండల ప్రచార కార్యదర్శి బొడ బావుసింగ్ నాయక్, మండల సలహాదారులు దరావత్ నాగు నాయక్, గౌరవ అధ్యక్షురాలు భుక్యా హరిరాం నాయక్, బానొత్ రాజెష్ నాయక్, బొడ బాలు నాయక్, ఆంగొత్ రమెష్ నాయక్, ఆంగొత్ సునిల్ నాయక్, ఆజ్మెర తులస్యా నాయక్, గుగులొత్ శంకర్ నాయక్, ఆజ్మెర ప్రవిన్ నాయక్, గుగులొత్ సుమన్ నాయక్ పాల్గొన్నారు.



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన ఎలగందల రాజును మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా నియమిస్తూ ఏఐసీసీ సభ్యులు దొంతు మాధవరెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంపెల్లి దేవేందర్ రావు, పాలాయి శ్రీనివాస్, యడ్ల జగన్మోహన్ రెడ్డి, శాఖమూరి హరిబాబు, మారబోయిన రాములు, ఎస్.కె. ముస్తాఫా లతో పాటు పలువురు పాల్గొన్నారు.





కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

రంగాపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంను మంగళవారం ప్రారంభించారు. 18 సంవత్సరాల దాటిన వారందరికీ కళ్ళ పరీక్షలు నిర్వహించారు. అవసరాన్ని బట్టి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. అన్ని అవయవాలలో కెల్లా కళ్ళు ప్రధానమైన అవయవాలని, కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి అన్నారు. ప్రభుత్వం కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా కళ్ళు ఆపరేషను ఉచితంగా నిర్వహిస్తుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, హెచ్ఈవో బల్గూరి సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్లు ముత్తయ్య, అనిల్, ఏఎన్ఎం ఎల్లారేశ్వరి, ఆశాలు రత్నకుమారి, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లాధికారి

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా వైద్యాధికారి సంజీవయ్య సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు కోసం ప్రభుత్వ ఆస్పత్రుని ఇంజనీర్లతో కలిసి అన్ని వార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఆస్పత్రిలో జరుగుతున్న పనులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోడయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేక రోగులకు ఇబ్బంది పడుతున్నారని, త్వరలోభర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డాక్టర్ చంద్రశేఖర్; సిబ్బంది ఉన్నారు.



ఆరె కుల ఆత్మ గౌరవ భవన నిర్మాణ ప్రారంభోత్సవ సభకు భారీగా తరలి రావాలి

- జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ

నవతెలంగాణ - నడికూడ

ఉప్పల్ భగాయత్ లో ఉదయం 11 గం.లకు జరిగే ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి నడికూడ మండలంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ నడికూడ మండల అధ్యక్షులు లోకటి నగేష్ ఆధ్వర్యంలో నడికూడ, పులిగిల్ల, వరికోల్, చర్లపల్లి, ముస్తాలపల్లి, ధర్మారం, కౌకొండ, సర్వాపురం, నర్సక్కపల్లి గ్రామాలన్ని సందర్శించి ఉప్పల్ భగాయత్‌లో జరిగే బహిరంగ సభకు ఆరె కులస్తులను తరలింపునకు సమాయత్తం చేయడానికి పర్యటన చేసి కరపత్రాలు అందజేశారు. ప్రతి గ్రామంలోని ఆరె కులస్తులు ఇంటికి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆరె సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు జిల్లా కార్యదర్శి నాగుర్ల సంతోష్, మండల నాయకులు కుడ్ల మలహాల్ రావు, వాంకే రాజు, ఇరువాలా కష్ణకాంత్ అలాగే గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతిపై విచారణ చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ లోని నవయుగ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి వివేక్ హాస్టల్లో అనుమానాస్పద మృతిపై అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ కన్నా డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు . చర్యలు తీసుకుని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, రాష్ట్ర నాయకులు దేవేందర్ ,సదానందం ,మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, రాకేష్, సంజీవ్ ,సుధన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని మోడల్ స్కూల్‌లో అఖిల్ అనే ఆరవ తరగతి విద్యార్థి మోడల్ స్కూల్ భవనంపై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యారు. మంగళవారం యూఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దామెరలో ఉన్న విద్యారి ఇంటిక వెళ్లి పరామర్శించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరారు. మోడల్ స్కూల్ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని, భోజనం కూడా సరిగా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి వైద్యం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గాయాలైన విద్యార్థికి ప్రభుత్వమే పూర్తిస్థాయి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు సిద్దార్థ మహేష్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

రాచరికం కాదు... సంక్షేమ రాజ్యం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్రంలో జరిగేది రాచరిక పాలన కాదు రేవంత్ రెడ్డి ఇది ఒక సంక్షేమ రాజ్యం అన్నది గుర్తుపెట్టుకోవాలని బీఆర్ఎస్ నియోజక వర్గ, జిల్లా అధ్యక్షులు , జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ములుగు జిల్లాలోని పస్రా గ్రామంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌పై రేవేంత్ రెడ్డి చేసిన వాఖ్యలను ఖండిస్తూ ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లా డారు. కొడంగల్ నియోజక వర్గంలో కనీస ఎమ్మెల్యే స్థానానికి కూడా ప్రజల మద్దతుతో గెలువలేని రేవంత్ రెడ్డి వచ్చి యాత్ర పేరుతో ములుగు జిల్లాలో కేసిఆర్‌పై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పాలనలోనే రైతుకు కనీస మద్దతు ధర లభించిందని గత ప్రభుత్వాలు ఏనాడు రైతును పట్టించుకున్న దాఖలాలు లేవన్న విషయం గుర్తు చేశారు. మేడారం తొలి అడుగుతో కేసిఆర్‌ను గద్దె దించడం అతనివల్ల కాదని, అదే కాంగ్రెస్ పార్టీకి ఆఖరి అడుగు అవుతుందని అన్నారు. సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తుద ముట్టించడం ఖాయమన్నారు. యాత్రల పేరుతో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చుకుంటూ కేసిఆర్‌ను విమర్శించడం మాని పార్లమెంట్ లో ఇదే ములుగు జిల్లాకోసం మేడారం జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటి కోసం కోట్లా డాలని హితవు పలికారు. ఈ రోజు దేశానికే ఆదర్శంగా రాష్ట్ర సంక్షేమ పథాకాలు నిలుస్తున్నాయన్న విషయాన్ని గుర్తుంచుకుని మాట్లాడాలన్నారు.

ఉద్యమకారులకు అన్యాయం చేసింది కేసీఆర్ : బీజేపీ

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 3 వ రోజు మహాదేవ్ పూర్ మండల కేంద్రం లో మంగళవారం ఇంటిటి ప్రచారం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్ షో లో మాజీ ఎమ్మెల్యే రాం రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను త్యాగం చేశారని, కొట్లాడి తెలంగాణ తెస్తే తమకు కెసిఆర్ అన్యాయం చేశాడన్నారు. తన కుమారుడు అమెరికలో ఉన్నత ఉద్యోగని సైతం విడిచి పెట్టి తెలంగాణ కోసం వచ్చాడని, తెలంగాణ రాష్ట్రం వద్దు అన్న వారిని, ఉద్యమ ద్రోహులను పార్టీలో తీసుకొని ఉన్నత పదవులు ఇచ్చాడని అన్నారు. అవినీతి తో లక్షల కోట్ల కెసిఆర్ కుటుంబం సంపాదించిందన్నారు అనంతరం సునీల్ రెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతు.. కెసిఆర్ కుటుంబ, నియంత పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఇందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ ప్రజా చైతన్య యాత్రను మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. నాలుగు సార్లు గెలిచిన శ్రీధర్ బాబు ఈ ప్రాంతనికి చేసిన అభివద్ధి ఏమిట అని ప్రశ్నించారు. మహాదేవ్ పూర్ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పిన నాయకులకు ఇంకా సోయి రావడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు పూర్తి స్థాయి నష్టం పరిహారం అందించలేదన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పాలకులు విస్మరించారన్నారు. యాత్ర ప్రముఖ్ వెన్నం పల్లి పాపయ్య,మండలం అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, యాత్ర సహా ప్రముఖ్ దుగ్గం తిరుపతి, మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుశ్రీశైలం వివిధ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కామోహన్ రావ్, కోయాల్కర్ నిరంజన్,జిల్లా ఉప అధ్యక్షులు ఆకుల శ్రీధర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగే రంజిత్ పాల్గొన్నారు.

చుక్క నీరు లేక ఎండిన చలివాగు

- ఆందోళనలో రైతన్నలు

నవతెలంగాణ-చిట్యాల



చుక్కనీరు లేక చలివాగు ఎండిపోయి రైతుల పంట పొలాలకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జూకల్ చిట్యాల తిరుమలాపూర్ ఏలేటి రామాయపల్లి నవాబుపేట గ్రామాల మీదుగా చలివాగు పారుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం యాసంగి సీజన్‌లో పూర్తిగా ఎండిపోయి పారకం బంద్ అయిందని రైతులు తెలిపారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి వరి నాటామని అన్నారు. చలివాగు ప్రాంతం నుండి నీరు రాకపోతే తమ పొలాలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి స్పందించి ఎస్సారెస్పీ కాల్వ ద్వారా చలి వాగు నీరు వదిలి రైతుల పొలాలను కాపాడాలని మండలంలోని ఏలేటి రామయ్య పల్లె చిట్యాల గ్రామ రైతులు జైపాల్ సురేందర్ రెడ్డి కోరారు. కాలువ ద్వారా చలి వాగు లోకి నీరు వస్తాయని ఆశతో వందల ఎకరాల్లో వరి పొలాలు వేశామన్నారు. నాటు వేసిన సమయంలో చలివాగు ప్రవహించిందని, నారు ఎదిగిన తరువాత పూర్తిగా ఎండిపోయి దర్శనమిస్తుందని పేర్కొన్నారు. నీరు లేక వరి పంట పొలాలు ఎదగడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే ఎస్ఆర్ఎస్పి డీబీఎం 38 కాల్వ ద్వారా నీరు వదిలి రైతుల పంటలు కాపాడాలని వేడుకుంటున్నారు.

శ్రీధర్‌బాబు అంటేనే అభివృద్ధి

- విమర్శించే హక్కు జక్కుకు లేదు : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు



శ్రీదర్ బాబు అంటేనే అన్ని వర్గాల ప్రజల అభివద్ధి కోరుకునే నాయకుడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు బుధవారం మండలంలోని రుద్రారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు విద్య,వైద్యం, అంతర్గత రోడ్లు, కట్టుకున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల తదితర సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ హయాంలో అందిస్తే ఇది తెలియని భూపాల పల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు శ్రీదర్ బాబును విమర్శించేస్థాయి జక్కుకు లేదన్నారు. విద్యార్థులను మంథని ఎమ్మెల్యే ఎవరో తెలుసాని అడగటం కాదు నీవు ఎవరికైనా తెలుసాని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ప్రస్తుతం మంథని ఎమ్మెల్యే,జాతీయ కాంగ్రెస్ కార్యదర్శిగా ఉన్న శ్రీదర్ బాబు ఉమ్మడి రాష్ట్రంలో తెలియని వారు ఉండరని,జెడ్పి చైర్మన్ గా నీవు ఎప్పుడైనా జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటించవా,జిల్లా ప్రజలకు జెడ్పి చైర్మన్ ఎవరో తెలియని పరిస్థితి ఉందని ఆరోపించారు. తమ నాయకుడు విద్యావంతుడు కాబట్టే మోడల్ స్కూళ్ళు, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు తెచ్చిన ఘనత శ్రీధర్ బాబుకే దక్కుతుందన్నారు.తమ నాయకుని గురించి మాట్లాడే ముందు అన్ని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సగ్గెం రమేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వెస్ట్ జోన్ డిసిపి

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌ను మంగళవారం ఈస్ట్ జోన్ డిసిపి పుల్లా కరుణాకర్ మంగళవారం రాత్రి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను,రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్‌రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలని తెలిపారు. మూఢనమ్మకాలపై ప్రజలకు తెలియజేస్తూ ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. వారితో పాటు పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య,స్థానిక సీఐ తౌటం గణేష్ కుమార్, ఎస్ఐ ప్రసాద్, శ్రీనివాస్,ఖలీమ్ రమేష్, వేణుభూపాల్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గీత కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి గౌడ కార్మిక సంఘం నేతల వినతి

నవతెలంగాణ- ములుగు



గీత కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గౌడ్ సంఘాల ఐక్య వేదిక గౌడ జేఏసీ ములుగు జిల్లా కమిటీ కోరింది. మంగళవారం టిపిసిసి అధ్యక్షులు, ఎంపీ అనుముల రేవంత్ రెడ్డికి నర్సాపూర్‌వద్ద వినతి పత్రం అందించారు. అనంతరం గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, గౌడ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్నే పల్లి కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కూనూర్ అశోక్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, గౌడ యూత్ జేఏసీ రాష్ట్ర నాయకులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. ములుగు ఏజెన్సీ లో గౌడ గీత కార్మికులకు సొసైటీ పునరుద్ధరించాలని అన్నారు. ఏజెన్సీలో సొసైటీలు రద్దు అయ్యాయని అన్నారు. ఏజెన్సీలో చెట్టు పైనుంచి కింద పడి చనిపోతే ఎక్స్గ్రేషియా రాదని, అందుకే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సొసైటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తాటి చెట్టు పైనుండి పడి మృతిచెందిన గౌడ కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పూర్తిగా అంగవైకల్యం చెందినవారికి రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, తాత్కాలికంగా వికలాంగులకు లక్ష ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. గీత కార్పొరేషన్ ఏర్పాటుచేసి బడ్జెట్లో రూ.5000 కోట్లు కేటాయించాలని, గీత కార్పొరేషన్ చైర్మన్ నియమించాలన్నారు. గౌడ గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఉచితంగా ఇవ్వాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి కై ప్రతి గౌడ సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. ప్రతి గౌడ కార్మికునికి ఆసరా పింఛన్ కాకుండా గౌడ గీత వృత్తి పింఛన్ రూ.5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి కమ్యూనిటీ హాల్, ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మించాలని, గౌడ గీత వృత్తి ప్రమాదంలో మృతి చెందిన గౌడ గీత కార్మిక కుటుంబంలోని పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించాలని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బహుజన యోధుడు మా జాతి ఆత్మగౌరవ ముద్దుబిడ్డ పోరాటయోధుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు తమ వంతు సహకరించాలనీ కోరారు.



కుష్టు వ్యాధి నిర్మూళనపై అవగాహన

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి రంగాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఇర్ప అశ్విని సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూళనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిపిఎంఓ సంజీవరావు, వైద్యాధికారులు డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహనా కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి నియంత్రణ గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది మైకోబాక్టీరియం లెప్రే వల్ల వస్తుందని, దీనికి ఎండిటి మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో దొరుకుతాయని తెలిపారు. కుష్టు రోగులను ప్రేమతో, ఆప్యాయంగా చూడాలని, వారి పట్ల వివక్ష చూపరాదని తెలిపారు.



రామాలయ కమిటీ అధ్యక్షునిగా దిడ్డి మోహన్ రావు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ రామాలయ ఆలయ కమిటీ అధ్యక్షులుగా దిడ్డి మోహన్ రావు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ ఆధ్వర్యంలో కమిటీ మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుసుమ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గండు నరేష్, ముంద్రాతి రమేష్, సలహాదారులు మద్దూరి రాములు, ముత్తినేని లక్ష్మయ్య, ఇందారం లాలయ్య, మేడిశెట్టి నరసింహయ్యకోశాధికారిగా గడ్డం రాజ్ కుమార్, తడక హరీష్, సహాయ కార్యదర్శులు గా మల్లికార్జున చారి, గంగెల్లి విజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాలయ కమిటీ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ రామాలయ అభివృద్ధికి గ్రామస్తుల, ఉన్నతాధికారుల సహాయ సహకారులతోటి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రామాలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి

నవతెలంగాణ-కాజీపేట

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో ముందుకెళ్లాలని, చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అవరోధించాలని కాజీపేట ఏసిపి శ్రీనివాస్ అన్నారు. కాజీపేట శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాల నందు కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరస్తులున్నారు జాగ్రత్త అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ఏసిపి శ్రీనివాస్, సీఐ గట్ల మహేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆన్లైన్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల సైబర్ నేరాలు అధికంగా పెరుగుతున్నాయని మొబైల్ గేమింగ్, ఓఎల్ఎక్స్, లాటరీ, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో మోసాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు గంజాయి మద్యపానం గుట్కా దురాలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. స్వీయ నియంత్రణ కలిగి చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆడపిల్లల శాంతి భద్రత కొరకు షీ టీం, 100 డయల్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ అరికట్టడానికి 1930 నంబర్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్వేత, ఏఎస్ఐ నాగమణి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ బాబురావు, డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రావుఫ్, భార్గవి లతా, పావని, శశాంక, రజిని, సునీల్,అనిల్, పల్లవి, శ్వేత, రవళీ, కష్ణంరాజు, రమ విద్యార్థులు పాల్గొన్నారు.



కాజీపేటలో రమాబాయి అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 125 వ జయంతిని కాజీపేట రైల్వే స్టేషన్ ముందు నిర్వహించి రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రమాబాయి అంబేద్కర్‌ను ఎనిమిదోవ ఏట వివాహం చేసుకుని అంబేద్కర్ ఆశయ సాధన కోసం తోడ్పాటుగా నిలిచారని అన్నారు. అంబేద్కర్ విదేశాల్లో చదువు కొనసాగిస్తున్న సమయంలో కష్టించి సమ్ము కూడగట్టి పంపించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసిందన్నారు. తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, రైల్వే మహిళా ఉద్యోగులు ప్రణీత, ఉపేంద్ర, రమదేవి రైల్వే జాక్ చైర్మన్ కొండ్ర నర్సింగారావు, సురేష్ కుమార్, తిరుపతి, అంకేశ్వరపు రాంచందర్, మల్యాల కష్ణ, భాస్కర్, నగేష్, మూర్తి, కొమ్మలు, శివ, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి దామెర మండల కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-దామెర

దామెర మండలము కోగిలవాయి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన బూత్‌ల వారిగా పార్టీని బలోపేతం చేయాలని బూత్ కమిటీలలో 22 మంది సభ్యులు ఉండాలని అన్నారు. అందులో ఒకరు సోషల్ మీడియా కన్వీనర్ గా ఉండాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి జరిగే కార్నర్ సమావేశాలకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. అసెంబ్లీ కో కన్వీనర్ మాదారపు రతన్. జిల్లా నాయకుడు గంకిడి బుచ్చిరెడ్డి వేల్పుల రాజకుమార్, మన్నెం రవీందర్ రెడ్డి, గన్ను సతీష్, జగన్ .పిట్టల రమేష్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



పండితులకు ప్రమోషన్లు కల్పించాలి

నవతెలంగాణ- ములుగు

ఈ షెడ్యూల్ లోనే అందరితోపాటు పండితులకు ప్రమోషన్ లు కల్పించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన కార్యాచరణ మేరకు మంగళవారం ములుగు జిల్లా పరిషత్ కార్యాలయము ముందు భాషా పండితులు బతుకమ్మలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని పండితుల ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి పాటల రూపంలో వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పండిత పిఈటీ జాక్ ఉపాధ్యాయులు ఎండి హమీద్, కృష్ణమూర్తి, సుభాష్, వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, వనిత, శాంసన్, రవి, రాజు, శ్రీనివాస్ వసంత,వెంకటాలక్ష్మి, సునీత, లక్ష్మయ్య మొదలగు వారు పాల్గొన్నారు.